# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 02 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 60/ పేజీలు : 8 / వెల : రూ.5/-




కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోండి



## భారత్– చైనా సంబంధాలకు 75 ఏళ్లు..

**జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు**

- ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలి
- పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్..
- రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయి...
- గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయి

2లో

**బీజింగ్:** భారత్– చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు– డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం విశేషం. పొరుగు దేశాలు

## ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు...
# కొత్త సారథి?

కొత్త సారథి ఎన్నికపై భాజపా ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

- భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు
- పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది
- ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం..
- మిగతా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషిచేస్తోంది
- భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి
- భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే..
- 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి
- బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి



**దిల్లీ:** భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో ఎన్నిక ఆలస్యం కావడంతో.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు సమాచారం. వచ్చే వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షుల పేర్లను ప్రకటించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించాక పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం.. మిగతా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషిచేస్తోంది. భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన

..2వ పేజీలో

## మే నెల నుంచి...
# స్మార్ట్ రేషన్‌కార్డులు

- మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తాం
- కొత్త రేషన్‌కార్డుల్లో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయి
- కుటుంబసభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఇస్తాం
- ఈ-కేవైసీ పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుంది
- మంగళవారం నుంచే దీపం-2 రెండోవిడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైంది
- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది
- నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చు
- వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడి
- రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి:** మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయని వెల్లడించారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఇస్తామన్నారు. ఈ–కేవైసీ పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని చెప్పారు. మంగళవారం నుంచే దీపం–2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందన్నారు. రైతుల

..2వ పేజీలో





## ఏప్రిల్ నెల పాఠశాలల సెలవులు జాబితా..

వేసవి సెలవుల కోసం విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఒక్కపూట బడులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి సెలవులు ఉండనున్నాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. వేసవి సెలవుల్లో భాగంగా ఈసారి 45 రోజులకు పైగా పాఠశాలలకు..

ఏప్రిల్ నెల ప్రారంభమైంది. ఈనెలలో సాధారణ సెలవులతో పాటు వేసవి సెలవులు కూడా రానున్నాయి. ఏప్రిల్ 23తో పాఠశాల చివరి రోజు కానుంది. ఆ తర్వాత నుంచి వేసవి సెలవులు రానున్నాయి. అయితే సెలవులు అంటే విద్యార్థులు ఎగిరి గంతులేస్తారు. అయితే వేసవి సెలవులకంటే ముందు ఏప్రిల్ నెలలో పాఠశాలలకు సాధారణ సెలవులు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో పండుగలు, ప్రత్యేక దినాల సందర్భంగా విద్యార్థులకు సెలవులు రానున్నాయి. ఏప్రిల్ నెలలో విద్యాసంస్థలకు ఎన్ని రోజులు సెలవులు ఉన్నాయో చూద్దాం.. మార్చి 31న –రంజాన్ పండుగ ఉంది. ఈ నేపథ్యంలో మరుసటి రోజు అంటే ఏప్రిల్ 1వ తేదీ కూడా పండుగ సెలవులు ఉంటుంది. దీంతో రంజాన్‌కు రెండు రోజులు సెలవులు. ఏప్రిల్ 6న ఆదివారం – ఈరోజు శ్రీరామనవమి. ఆలయాల్లో రాముల వారి పెళ్లి వైభవంగా జరుపుతారు. ఆ రోజున అన్ని విద్యాసంస్థలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 10న గురువారం – మహావీర్ జయంతి.

..2వ పేజీలో

## ప్రజలే ముందు...
# ఆ తర్వాతే ఏదైనా..

**ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో** | **క్షేత్రస్థాయిలో పని చేస్తున్నాం**

- లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు
- రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పా..
- పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం..
- దివ్యాంగులకు రూ.6వేల పింఛన్లు ఇస్తున్నాం..
- కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం
- కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది
- పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది
- అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం
- రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం
- రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది..రాష్ట్రానికి పోలవరం జీవనాడి
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11వేలకోట్లు కేంద్రం ఇచ్చింది
- స్టీల్ ప్లాంట్ కూడా గాడిన పడింది..విశాఖకు రైల్వే జోన్ వచ్చింది
- ఈనెలలో మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించి జూన్‌లోపు ఉద్యోగాలు ఇస్తాం
- రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం : సీఎం చంద్రబాబు

..2వ పేజీలో



**చినగంజాం:** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నట్లు చెప్పారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్ల పాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పానని, ఆ మాట ప్రకారం ముందుకువెళుతున్నామన్నారు. “పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ. 33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ. 2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక

సూర్య



# ప్రజలే ముందు.. ఆ తర్వాతే ఏదైనా..

(మొదటిపేజి తరువాయి)

నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రానికి పోలవరం జీవనాడి. 2027 నాటికి ఆ ప్రాజెక్టును పూర్తిచేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. గత పాలకులు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దివాళా తీయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11వేలకోట్లు కేంద్రం ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ కూడా గాడిన పడింది. విశాఖకు రైల్వే జోన్ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం. ఈనెలలో మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించి జూన్‌లోపు ఉద్యోగాలు ఇస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు

# కొత్త సారథి?

**(మొదటిపేజి తరువాయి)** కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే.. 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికిముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే, ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్న ప్పటికీ హరియాణా, ఝార్ఖండ్, మహారాష్ట్ర, దిల్లీ వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం చోటుచేసుకుంది. మరోవైపు, భాజపా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం అంత సులభమేమీకాదు. అనేక సామాజిక, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సి ఉండటంతో కమలనాథులు.. ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసే దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

# భారత్– చైనా సంబంధాలకు 75 ఏళ్లు..

**(మొదటిపేజి తరువాయి)** శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్– చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

# మే నెల నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు

**(మొదటిపేజి తరువాయి)** నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చని చెప్పారు. వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. వాట్సప్ ద్వారా 16వేల మంది రైతులు ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

## యాంటీబయాటిక్స్ నుండి డయాబెటిస్ మాత్రల వరకు..

# 900 కంటే ఎక్కువ మందుల ధరలు పెంపు!

ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వు 2013లోని పేరా 16(2) ప్రకారం.. కంపెనీలు WPI ఆధారంగా తమ మందుల ధరలను పెంచుకోవచ్చని, ప్రభుత్వం నుండి ముందస్తు



అనుమతి పొందాల్సిన అవసరం లేదని NPPA తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. అటువంటి పరిస్థితిలో ఏప్రిల్ 1 నుండి మందుల.. ఇన్ఫెక్షన్, డయాబెటిస్, గుండె జబ్బులు లేదా నొప్పికి మందులు తీసుకుంటుంటే ఇప్పుడు వాటిని కొనడానికి గతంలో కంటే ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుండి 900 కంటే ఎక్కువ ముఖ్యమైన మందులు ఖరీదైనవిగా మారాయి. ఈ మందుల ధరలు 1.74% పెరిగాయి. ఔషధాల ధరలను ప్రభుత్వ జాతీయ ఔషధ ధరల అథారిటీ నిర్ణయిస్తుంది. గత సంవత్సరం టోకు ధరల సూచిక ప్రకారం.. ప్రతి సంవత్సరం ధరలు మారుతూ ఉంటాయి. ఈ మందులన్నీ జాతీయ ముఖ్యమైన ఔషధాల జాబితాలో భాగం. ఇందులో అనస్థీషియా, అలెర్జీలు, నాడీ సంబంధిత రుగ్మతలు, గుండె జబ్బులు, చెవి–ముక్కు–గొంతు వంటి రోజువారీ మందులకు ఉపయోగించే పారాసెటమాల్, అజిత్రోమైసిన్, రక్తహీనత, విటమిన్లు ఉన్నాయి.

## బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభపై

# కేసీఆర్ ఫోకస్

**వరంగల్‌లో జరిగే గులాబీ పార్టీ సిల్వర్‌జూబ్లీ సభపై కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టారా?.. కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు రెడీ అవుతున్నారా?.. వరంగల్ సభపై ఆ జిల్లా నేతలకు కీలక ఆదేశాలు ఇచ్చారా?.. అసలు.. వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభపై కేసీఆర్ ఆలోచన ఏంటి?...**



బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారన్నారు ఆ పార్టీ అధినేత కేసీఆర్. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఎర్రవెల్లి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేసీఆర్.. ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజోతోత్సవ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రేపు ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభ స్థలానికి భూమిపూజ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలన్నారు కేసీఆర్. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు.. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఇక.. సిల్వర్‌జూబ్లీ మహాసభ నిర్వహణ బాధ్యతలను అప్పగించినందుకు కేసీఆర్‌కు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు ధన్యవాదాలు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు ఓరుగల్లు బీఆర్ఎస్ నేతలు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి..

## రెండ్రోజులు ఎర్రబ్యాడ్జీలతో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

**విజయవాడ:** సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఏపీ వ్యాప్తంగా అన్ని బస్ డిపోల్లో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు రెండు రోజులు ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలియజేయనున్నారు. ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయనున్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సస్పెన్షన్లు, తొలగింపులు లేకుండా 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ మేరకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఎంఎంయూఏ నేతలు వినతి పత్రం అందించారు. "మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి. నాన్ ఆపరేషనల్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలి. నైట్ అవుట్ అలవెన్సును రూ. 150 నుంచి రూ. 400 వరకు పెంచాలి" అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఎంయూఏ నేతలు కోరారు.

# ఏప్రిల్ నెల పాఠశాలల సెలవులు జాబితా..

**(మొదటిపేజి తరువాయి)** ఈ సందర్భంగా పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 13న ఆదివారం – ఈరోజు 'బైశాఖి' నిర్వహిస్తారు. అయితే ఆదివారం కాబట్టి అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 14న సోమవారం – డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 18న శుక్రవారం – 'గుడ్ ఫ్రైడే' ఇది ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ఈరోజు కూడా అన్ని పాఠశాలలు, కాలేజీలకు సెలవు ఉంటుంది. అంతేకాదు బ్యాంకులు సైతం మూసి ఉంటాయి. నెలలో అనేక రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రానున్నాయి. అయితే కొన్ని ప్రత్యేక రోజులు, పండుగలు రోజుల్లో మాత్రం ఆయా ప్రాంతాలను బట్టి సెలవులు ఉంటాయని గుర్తించుకోండి. ఇది ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా అమలు చేస్తారు.



**ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు :** ఇదిలా ఉండగా.. వేసవి సెలవుల కోసం విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఒక్కపూట బడులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి సెలవులు ఉండనున్నాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. వేసవి సెలవుల్లో భాగంగా ఈసారి 45 రోజులకు పైగా పాఠశాలలకు సెలవులు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 24 నుంచి సెలవులు ప్రకటించి.. తిరిగి జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ సెలవులపై ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

## కంచ గచ్చిబౌలి భూముల విషయంలో

# జోక్యం చేసుకోండి

**- కేంద్ర అటవీ శాఖ మంత్రికి తెలంగాణ బీజేపీ విజ్ఞప్తి**

**రంగారెడ్డి జిల్లాలోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములపై రాజకీయంగా దుమారం రేగుతోంది. భూముల వేలాన్ని ఉపసహంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది బీజేపీ. దీనిపై ఢిల్లీ స్థాయిలో పోరాటం చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ నేతల బృందం.. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి లేఖను అందజేసింది. తాజాగా తెలంగాణ బీజేపీ నేతలు.. కేంద్ర పర్యావరణం, అడవుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిశారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరిట లేఖను అందజేశారు.**

కంచ గచ్చిబౌలి గ్రామంలో ప్రభుత్వం వేలం వేయదలిచిన భూమిలో.. దట్టమైన చెట్లు, గడ్డి భూములు, వృక్ష సంపద, సరస్సులతో కూడిన అడవి ఉందని బీజేపీ ఎంపీలు కేంద్ర అటవీ శాఖ మంత్రికి అందజేసిన లేఖలో పేర్కొన్నారు. దీనికి తోడు అడవిలో 'పుట్ట గొడుగుల శిలలుగా' పేరొందిన ప్రత్యేకమైన రాతి నిర్మాణాలు ఉన్నాయని ప్రస్తావించారు. దాదాపు 237 జాతుల పక్షులు, నెమళ్ళు, మచ్చల జింకలు,



నక్షత్ర తాబేళ్లు, ఇండియన్ రాక్ పైథాన్ వంటి వాటికి ఈ అటవీ ప్రాంతం ఒక ముఖ్యమైన పర్యావరణ ఆవాసం అని లేఖలో రాసుకొచ్చారు. అడవి లక్షణాలను కలిగి ఉన్న అన్ని ప్రాంతాలు.. "డీమ్డ్ ఫారెస్ట్" జాబితాలోకే వస్తాయని.. 12.12.1996 న గౌరవనీయ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో ఉందని లేఖలో ప్రస్తావించారు. ప్రస్తుతం వివాదంలో ఉన్న భూమి రెవెన్యూ లేదా అటవీ రికార్డులలో అధికారికంగా అడవిగా వర్గీకరించబడనప్పటికీ.. దాని లక్షణాలు, పర్యావరణ విలువ ఆధారంగా అటవీ ప్రాంతంగా బేరీజు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గౌరవనీయ సుప్రీంకోర్టు నిర్దేశించిన చట్టం ప్రకారం, కాంచా గచ్చిబౌలి గ్రామంలో ఉన్న 400 ఎకరాల భూమి డీమ్డ్ ఫారెస్ట్‌గా అర్హత పొందిందని లేఖలో పొందుపరిచారు. అందువల్ల ఆ భూమి అటవీ సంరక్షణ చట్టం 1980 కింద రక్షిత పరిధిలోకి వస్తుందని ఎంపీలు కేంద్రం అటవీ శాఖ మంత్రికి ఇచ్చిన లేఖలో ప్రధానంగా హైలెట్ చేశారు. అయితే, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (%ఐ+××జ%) అక్కడ లే అవుట్ వేసి.. వృక్షసంపదను చట్టవిరుద్ధంగా తొలగించడం ప్రారంభించిందని ఫిర్యాదు చేశారు. దీనిపై రాష్ట్రం%ఔ% కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పొందలేదని లేఖలో పేర్కొన్నారు. అడవిని తొలగించి లేఅవుట్ అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించే ముందు పర్యావరణానికి ఎంతో మేర హాని జరుగుతుందని కూడా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని అటవీ సంపదను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను.. బీజేపీ ఎంపీల బృందం అభ్యర్థించింది.

## తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంలో

# కీలక పరిణామం..

**మల్లికార్జున ఖర్గే, వేణుగోపాల్‌కు జానారెడ్డి లేఖ**

**త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాశారు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.**



త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాశారు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గర పడిందనే సమయంలో జానారెడ్డి వంటి సీనియర్ నేత లేఖ రాయడం కీలక పరిణామమనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

## సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వేకి

# రికార్డు స్థాయి ఆదాయం

**హైదరాబాద్:** సరకు రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే (ద.మ.రైల్వే) 2024–25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని గడించింది. సరకు రవాణా విభాగంలో 144.140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరకు రవాణాను సాధించి రూ.13,825 కోట్ల ఆదాయం ఆర్జించింది. జోన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే అత్యుత్తమ రికార్డు అని ద.మ.రైల్వే వెల్లడించింది. 2023–24లో సమకూరిన ఆదాయంతో పోల్చితే ఇది 2 శాతం ఎక్కువని పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ, సమష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించినట్లు ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు.

# శ్రీశైల మల్లన్న హుండీల లెక్కింపు

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 01 సూర్య న్యూస్** మంగళవారం న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.6,09,85,947/- నగదు రాబడిగా లభించింది.కాగా





ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (05.03.2025 నుండి 31.03.2025 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 200 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారు, 6 కేజీల 200 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 990 యుఎస్ఏ డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు 16 మలేషియా రింగిట్స్. 30 - ఆస్ట్రేలియా డాలర్లు, 20 యుకే పౌండ్స్, 810 - యుఏఈ దిర్హమ్స్, 250- మెక్సికో పీసో, 130-కెనడా డాలర్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

### భక్తుల కు మెరుగైన వసతులను...

## కల్పించేందుకు కృషి చేస్తాం

**మహానంది ఏప్రిల్ 01 సూర్య న్యూస్** భక్తుల కు మెరుగైన వసతులను కల్పించేందుకు కృషి కృషి చేస్తామని కేసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు.



మహానంది పుణ్యక్షేత్రంలో 2025 సం టెండర్ల ద్వారా సెల్ఫోన్లు %ఠ% లగేజీ భద్రపరచు, టెంకాయలు అమ్ముకొనుటకై లైసెన్స్ పొందిన వాటిని మంగళ వారం కేసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామ లింగారెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాల్సిందిగా కోరారు. భక్తుల రద్దీతో దేవస్థానం ఆదాయం పెరుగుతున్నప్పటికీ దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఈవో ఎన్ శ్రీనివాస రెడ్డి, మహానంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని , మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, నరాల మోలేశ్వర్ రెడ్డి, వేమూరు కేశవరావు, సుదర్శన్ రెడ్డి, పాశం రాజు, మండల టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అభాగ్యులకు,అనాథలకు ఓ పూట

## అన్నం పెట్టే దిశగా మాపయనం

**ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ**

**రాయదుర్గం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ ఫుడ్ చాలెంజ్ అంటూ ప్రతినెల 1వ తేదీ మరియు 15వ తేదీలలో రాయదుర్గం నాగయ్య, బళ్లారి



మారేష్, మోతి శంకర్, బార్తీక సురేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళ వారం రాయదుర్గం పట్టణం లోనే ఓ పూట ఆహారం కోసం ఎదురు చూస్తున్న వారికి ఆహారం పొట్లాలు అందించారు ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ,ఆకలి బాధ చాలా భయంకరంగా ఉంటుంది,రోజులో చాలామంది ఆహారం లేక ఏమి చేయాలో తెలియక బాధ పడుతుంటారు అలాంటివారికి కొంతమందికైనా ఆకలి తీర్చాలానే సంకల్పంతో నెలలో రెండు సార్లు 1,15వ తేదీలలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం,మా సేవలలో మీరుకూడా భాగస్వామ్యం కావాలని కోరారు.

## అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** పట్టణం లో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యం ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము






చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు సురేష్, మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్సరు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు.ట్రస్ట్ సభ్యులు నాగరాజు, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు సురేషు, అప్సర, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించిన

## ఎన్డీఏ కూటమి నాయకులు



**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 01సూర్య న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర గౌరవనీయులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మల్లవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం టీడీపీ & జనసేన పార్టీ కూటమి నాయకులు ఉగాది సంవత్సరం ముగించుకుని కొత్త సంవత్సరంలో కొత్తగా ఉపాధి హామీ పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు. విడుదల వెంకటలక్ష్మి అర్జునరావు గారు గ్రామ సర్పంచ్ గ్రామ వార్డు నెంబర్లు , మల్లవరం జనసేన అధ్యక్షుడు జీవి.నాయుడు ,మండల ప్రధానకార్యదర్శి కోమరపు శివ జనసేన నాయకులు పాల్గొన్నారు

# ఒక్క వార్డెన్ ....ఐదు హాస్టళ్లు.!?

**బాధ్యత మాత్రం అటెండర్లది..బిజీబిజీగా ఇంచార్జీ వార్డెన్ లు..?...పినపాక నియోజకవర్గం లో విద్యార్థుల దుస్థితి**

**పినపాక ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** ఒక్క వార్డెన్ ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా మూడు నుంచి ఐదు హాస్టళ్ల బాగోగులు చూడాలి ఇదేంటి అని ఎవరైనా వార్డెన్ లు లేరా అంతా మీరే చూసు కోవాలా..? అని ఎవరైన అమాయకంగా అడిగితే.. ఔను ఇంచార్జ్ బాధ్యతలు నాకే ఇచ్చారు. మరి నేనే చూసుకోవాలంటూవిసురుగావెళ్ళిపోతారు.అయితే హాస్టళ్ల నిర్వహణ బాధ్యత మాత్రం వార్డెన్లు అటెండర్లకు అప్పగించారు. దీనితో వార్డెన్లు గెస్ట్ లా అలా వచ్చి ఇలా వెళ్లిపోతారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదంతా ఎక్కడో కాదు పినపాక నియోజకవర్గం లోని హాస్టళ్ల దుస్థితి. పాపం కక్కలేక మింగలేక విద్యార్థులు వాళ్ల దయనీయ స్థితి లోపలనే దాచుకొంటున్నారు. జవాబుదారీతనం లేకపోవడంతో అంతా ఇష్టారాజ్యంగా నడుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే...గత ఏడాది కాలంగా పినపాక నియోజక వర్గ మండలాలలో ప్రభుత్వ షెడ్యూల్డ్, గిరిజన కులాల, బాలుర, బాలికల వసతి గృహంలో, ఫుల్ టైమ్ వార్డెన్ లు లేక ఒక్కో వార్డెన్ కి నాల్గు, మూడు హాస్టళ్లు ఇంచార్జి భాధ్యతలు, అధికారులు అప్పగించడం తో ఆయా హాస్టల్ ల్లు తీవ్ర సంక్షోభం లో పడుతున్నాయి.ఒక్క హాస్టల్ నే సరిగ్గా మెయింటైన్ చేయ లేని వార్డెన్లు పలు హాస్టళ్లు ఎలా మెయింటైన్ చేస్తారు, అని స్థానికులు విమర్శలుగుప్పిస్తున్నారు. హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు సరైన ఆహారం పెట్టేవారు లేక, అదేవిధంగా వారి ఆలనా పాలనా చూసే వారు లేక విద్యార్థులు ఇష్ట రాజ్యాంగ బయటికి వెళ్లి సాయంత్రం రాత్రి వేళల్లో హాస్టల్ కి వస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్లో, హై స్కూల్, కాలేజీ విద్యార్థుల బాగుగోలు సరిగా చూడటం లేదని, ఆయన ప్రవర్తన నియమావళి బాగోలేదని, ఆతన్ని అశ్వరావుపేట కు బదిలీ చేశారు. అనంతరం ఎస్సీ బాయ్స్ హాస్టల్ కు పినపాక మండలంలో రెండు హాస్టళ్ల బాధ్యతలు నిర్వహిస్తున్న వార్డెన్ కి మరొక రెండు హాస్టళ్లు ఇంచార్జి భాధ్యతలు అప్పజెప్పారు. అదేవిధంగా షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో మహిళ వార్డెన్ కి మరొక రెండు హాస్టల్లు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఒక్క హాస్టల్ ను చూసుకోవడం లోనే ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో మూడు నాలుగు హాస్టల్ల బాధ్యతలు అప్పగించడంలో ఆంతర్యం ఏమిటో నని పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ప్రతి హాస్టల్ కి వార్డెన్ తప్పనిసరి ఉండాలి అలాంటది ఒక్కరికే మూడు నుంచి నాలుగు హాస్టళ్ల బాధ్యతలు ఇస్తే విద్యార్థులను వారి భవిష్యత్తును చూసుకునే వారెవరు, అధికారులు అసలు ఉన్నారా లేరా, ఉంటే విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటారా అంటూ స్థానిక మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు కోపోద్రిక్తులవు తున్నారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులకు సంబంధించి రోజువారి ఆహార నియమ నిబంధనలు తాటికాయ అంత అక్షరాలతో సూచిక బోర్డు పెట్టారు కానీ, సూచిక బోర్డులో ఉన్నటువంటి మేను కేవలం చూసుకోవడానికి చదువుకోడానికి మాత్రమే తప్ప అందులో ఏ ఒక్కటి విద్యార్థులకు అందించడం లేదని హాస్టల్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన కొందరు వార్డెన్లు బియ్యం నిత్యవసర సరుకులు హాస్టల్లో పనిచేస్తున్న సిబ్బందితో పక్కదారి పట్టిస్తూ వేల రూపాయలు పోగు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అలసత్వం పక్కనపెట్టి ప్రతి హాస్టల్కు ఫుల్ టైం వార్డెన్ ని నియమించి విద్యార్థుల భవిష్యత్తును చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.

## మహాలక్ష్మి అలంకారంలో వైష్ణవీదేవి

**చౌడేపల్లి ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్లలో స్వయంబు గా వెలసిన వైష్ణవి దేవి ఆలయంలో లలితాదేవి నవరాత్రులలో భాగంగా మూడవరోజు మహాలక్ష్మి



అలంకారం లో భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పూజలు చేసి, అలంకరణ చేశారు. ఈ పూజకు మండలం నుండే కాకుండా చుట్టుపక్కల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇక్కడ ఈ స్వయంబుగా వెలసిన అమ్మవారి ఆశీస్సులకోసం అనునిత్యం ప్రజలు వస్తుంటారు. అలాగే ఇక్కడ సంతానం లేని వాళ్ళు అమ్మవారి సేవచేసుకొని మొక్కులు చేసుకొని, వాళ్ళకు సర్గుతాన భాగ్యం కలిగిన తర్వాత ఎందరో నిత్య కార్యక్రమాలు చేస్తుంటారు. దక్షిణ భారతదేశం లోగల ఏకైక స్వయంబు వైష్ణవి దేవి ఆలయం కావడం విశేషం.

### ప్రశాంతంగా ముగిసిన...

## పదవ తరగతి పరీక్షలు

**చివరి రోజు ఆకతాయిల వికృత చేష్టలు**

**విసుగు చెందిన పాదచారులు**

**చౌడేపల్లి ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** మండలం లో గల పదవతరగతి పరీక్ష కేంద్రం లో ప్రశాంతం గా పరీక్షలు ముగిసాయి.ఐతే ఒకపక్క ప్రైవేట్ కళాశాలలు కార పత్రాలు




పంచుతుంటే మరో ప్రక్క ఆకతాయిలు ద్విచక్రవాహనాలతో పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ అమ్మాయిల దృష్టిలో పడాలని పాఠశాల ప్రధాన ద్వారం కు ఇటు ఇరవై మీటర్లు, అటు ఇరవై మీటర్లు ద్విచక్ర వాహనాలు తిప్పుతూ నానా రభస సృష్టించారు. ట్రాఫిక్ జామ్ అయింది. అయితే కూడా యువకులు తమ ద్విచక్ర వాహనాలను పైకి లేపుతూ, పెద్దగా కేకలు వేస్తూ, పాదాచారులను ఇబ్బంది పెట్టారు.పరిక్షా కేంద్రంలోగల పోలీసులు ఏమాత్రం పట్టించుకోలేదు. పాఠశాల ప్రధాన ద్వారం వద్దనే తిరుగుతూ హంగామా చేశారు.అక్కడకు తమ పిల్లలకోసం వచ్చిన తల్లిదండ్రులు కూడా చాలా ఇబ్బంది పడ్డారు. ఎవరెవరు ఎలా హంగామా చేశారో పాఠశాల ప్రధాన ద్వారం వద్దగల సిసి కెమెరాలు పరిశీలిస్తే అసలు నిజాలు బయటపడుతాయి.

## నాల్గవ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**హిందూపురం ఏప్రిల్0 1సూర్య న్యూస్** స్థానిక ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రతినెల అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంగళవారం ఉదయం 6 గంటలకే వార్డ్ ఇంచార్జ్ ఏంటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పింఛన్దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సై టిబి పరీక్షలు ఉచితం

**-ప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**చౌడేపల్లి ఏప్రిల్ 01సూర్య న్యూస్:** సై-టిబి పరీక్ష సీరం-మైలాబ్ అభివృద్ధి చేసిన ఈ చర్మ పరీక్ష, గుప్త క్షయవ్యాధిని గుర్తించడంలో సహాయపడుతుందని, ఇది 2025 నాటికి



క్షయవ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యంతో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగమైంది. నవంబర్ 2024నుండి నమోదైన టిబి కేసులు కాంటాక్ట్స్ ఇంట్లోగాని, పనిచేసే చోటగాని వ్యక్తులకు ఉచితంగా పరీక్షలు జరపబడునని, జబ్బులక్షణాలు తెలియక మునుపే, గళ్ళ, ఎక్స్ రే కంటే ముందుగానే సై టిబిపరీక్షలో వ్యాధి లక్షణాలు కనబడుతాయి. అటువంటి వాటికి టిబి మందులు ఇవ్వబడునని, బి. సి. జి వ్యాక్సిన్ తో పనాలేదని, ఈ కార్యక్రమం మండలంలో గల అన్ని సచివాలయాల లో జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందులో భాగంగా మంగళవారం చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించడం జరిగిందని డాక్టర్ జి. పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టి. బి సూపర్ వైజర్ సిద్దార్థ, ల్యాబ్ టెక్నిషియన్ హేమాద్రి, యం. యల్. హెచ్ పిలు, ఏ, యన్. యం. లు పాల్గొన్నారు.

### ఆదోనిని కరువు మండలంగా ప్రకటింపజేయడంలో

## విఫలమైన ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని (రూరల్)ఏప్రిల్ 0 1 సూర్య న్యూస్ :** ఆదోనిని కరువుమండలముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించటంలో ఎమ్మెల్యే పార్థసారథి గారు విఫలం కావడం శోచనీయం.



దీన్ని యమ్. హెచ్. పి. సమితి ఖండిస్తున్నది. అసెం బ్లీలో గంటలకొద్ది ప్రసం గించి ఎమ్మెల్యే పార్థసారథి గారు సాధించినది శూన్యం అని తెలుస్తోంది. ఆదోని మండలంలో సరైన వర్షాలు, నీటి సదుపాయం లేక లక్షమందికి పైగా వలస వెళుతున్నా కూడా ఎమ్మెల్యే గారు ఆదోని మండలాన్ని కరువుమండలముగా ప్రకటిం పజేయక పోవటం ఎమ్మెల్యే వైఫల్యమే తప్ప మరొటి కాదు. ఆదోని డివిజన్ కు ఎల్.ఎల్.సి. ద్వారా వీలైనంత ఎక్కువ నీటిని కేటాయించి ఆదోని పల్లెల తాఖహగుసాగునీటి అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టాలని మైనార్టీ హక్కుల పరిరక్షిణ సమిత తరపున డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ఆదోని ఒకప్పుడు పారిశ్రామికంగా ప్రసిద్ధి కాబట్టి ఆదోనిలో లభించే ముడిసరుకులు, మానవవనరుల ఆధారంగా ఆదోనిలో విరివిగా పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎమ్మెల్యే గారు కూడా చిత్తశుద్ధితో ఆదోని అభివృద్ధి కోసం పనిచేయాలని ప్రచారం మానుకొని ఆదోని అభివృద్ధి కోసం నిజాయితీకి పని చేయాలని ఎం.హెచ్. పి.సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. కార్యక్రమంలో ఎన్ హెచ్ పి సమితి రాష్ట్ర కార్యదర్శి మరియు సలహాదారు నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.ఎ. నూర్ అహ్మద్,మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# లక్షల ఎకరాల పంటచేలుకు నీరు అందించడమే లక్ష్యం

**సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్....వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి**

**నియోజకవర్గ డిస్టిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు...-సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు**

**ఆత్రేయపురం ఏప్రిల్01 సూర్య న్యూస్:** లక్షల పంట భూమి ఎకరాలకు నీరు అందేలా సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్టిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సెంట్రల్ డెల్టా జిల్లా నీటి ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సెంట్రల్ డేటా వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు.సాగునీటిపై ఆధారపడి వ్యవసా యాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు, సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని





చెప్పారన్నారు.తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. అలాగే సెంట్రల్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మన్ లు పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



### పన్నులు కట్టించుకుంటారు...

# కుక్కలను పట్టించుకోరు

**చౌడేపల్లి ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో హైస్కూల్ వీధిలో కుక్కల బెండద అధికంగా వుంది పట్టించుకోండి అంటూ వారం క్రితమే సూర్య వెలుగు జాతీయ దినపత్రిక లో పన్నులు కట్టించుకుం టారు, కుక్కలను పట్టించుకోరు అనే వార్తకథనాలు రాయడం జరిగింది.వార్తకథనాలు వచ్చినా కూడా పంచాయతి అధికారులు పట్టించుకోలేదు. మంగళవారం ఉదయం 9గంటల ప్రాంతంలో హై స్కూల్ ముందే కుక్కలు ఆరు సంవత్సరాల పాపను కరిచాయి.అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఉంటే పాపను కుక్కకరచి ఉండేదా? ఇకనైనా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడండి. సమస్య ఎక్కడైతే ఉందో తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.



పన్నులు కట్టించుకుంటారు

-కుక్కలను పట్టించుకోరు..!

చౌడేపల్లి మార్చి26 సూర్య న్యూస్: గ్రామ పంచాయతీ అధికారులు ఇంటిపన్నులు, కుళాయి నీటి పన్ను,ఇలా వివిధ రకాల పన్నులు మాత్రం టైం టూ టైం వసూలు చేస్తున్నారు. గ్రామం లో కుక్కల బెడద విపరీతమై దారిన వచ్చిపోయే వాళ్ళను వెంబడిస్తున్నాయి. అటువంటి కుక్కలను నియంత్రించాల్సిన అవసరం గ్రామపంచాయతీ అధికారుల పై లేదా అంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి.కావున సంబంధిత అధికారులు వీధి కుక్కల ను నియంత్రించాలని,పశు సంవర్ధక శాఖతో కలసి వాటికి సంతానోత్పత్తి కలగకుండా చేయాలని,అలాగే పెంపుడు కుక్కలకు విధిగా లైసెన్సులు మంజూరీ చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

సూర్య www.suryavelugu.in 27 Mar 2025 - Page 4

## సజావుగా జరిగిన పెన్షన్

# పంపిణీ కార్యక్రమం

**94 శాతం పెన్షన్ పంపిణీ**

**ధర్మవరం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పెన్షన్ కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కొన్ని కేంద్రాల వద్ద కమిషనరే స్వయంగా పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెన్షన్ను సచివాలయ సిబ్బంది ఇంటింటా వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని 40 వార్డులలో 18,032 మంది పెన్షన్ దారులకు 7 కోట్ల 84 లక్షల 63 వేల 500 రూపాయలను సకాలంలో పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీన 94 శాతం పెన్షన్లను మా సచివాలయ258 మంది ఉద్యోగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈనెల మూడవ తేదీ లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ ఉదయభాస్కర్ పాల్గొన్నారు.



# ఉపాధి హామీ నిధులు గోల్మాల్..!

**13 లక్షల 13 వేల 680 గల్లంతు...!**

**ఆడిట్ లో బయటపడ్డ అవినీతి..అవినీతికి పాల్పడిన వారిపై రికవరీ పిడి గంగాభవాని వెల్లడి**

**కొడవలూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొడవలూరు మండలంలో 13 లక్షల 13 వేల680 రూపాయల నిధులు గల్లంతు అయినట్టు పిడి గంగాభవాని తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణం నందు కొడవలూరు మండలంలోని 24 పంచాయతీలకు 2023 - 24 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ సంబంధించి జరిగిన అవినీతిపై కారకులైన వారిపై రికవరీ కు ఆదేశించినట్లు తెలిపారు. అయితే ఈ సమావేశంలో రేగడిచిలక పంచాయతీకి సంబంధించి ఎన్ఆర్ఈఎస్ నిధులలో 11 లక్షలు గోల్మాల్ అయినట్లు గ్రామ స్థానికుడు భాస్కరరావు సమావేశంలో అధికారులకు తెలియజేశారు. ఈ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి రికవరీ చేయాలనిసిందిగా కోరారు. అయితే దీనిపై స్పందించిన పిడి గంగాభవాని దుర్వినియోగం జరిగింది వాస్తవమే ఈ విషయం ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, డి వి ఓ డి.విజయలక్ష్మి ఎన్ ఆర్ ఈ ఎస్ ఏ పి డి ఎం మదుల. సతీష్ బాబు ఎస్ ఆర్ పి బి. కన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి హాకీ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు



**ధర్మవరం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ధ గవర్నమెంట్ హై స్కూల్ మైదానంలో ఈ నెల 6 నుంచి 9 వతేదీ జరుగునున్న 15వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర ఛాంపియన్ షిప్ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నామని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్య ప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. దివంగత వ్యాయామ ఉపాధ్యాయులు ఊకా అశ్వర్థ నారాయణ, జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో అశ్వర్థ నారాయణ, శిక్షణలో చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారన్నారు. ఈ టోర్నమెంట్ ను హాకీ ఆంధ్ర ప్రదేశ్ సౌజన్యంతో, హాకీ శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పోటీ లకు వివిధ జిల్లాల నుంచి 22 జట్లు పాల్గొంటాయన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని వెల్లడించారు.క్రీడాకారులకు భోజన, వసతి, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**జగ్గయ్యపేట ఏప్రిల్01 సూర్య న్యూస్** నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స చేయించుకుని అనంతరం ఆ బిల్స్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకున్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 18 లక్షల, 33 వేల, 556 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పెనుగంచిప్రోలు గ్రామంలో ఆర్యే ఫంక్షన్ హాల్లోఎమ్మెల్యే తాతయ్య లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భయపడరు

**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**నెల్లూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ %ఽ% ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ తీరును చూసి ఈరోజు ప్రజలు అసహ్యించుకుంటునారని మండిపడ్డారు. నిన్నటి రోజున కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.బలవంతపు వాంగ్మూలంతో కాకాణిపై అక్రమ కేసు కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు పరాకాష్ట ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ధ్వజం మెట్టారు.గత శనివారం వరకు నెల్లూరులోనే కాకాణి గోవర్ధన్రెడ్డి ఉన్నారు అని అయినా నోటీసులు ఇవ్వడానికి రాని పోలీసులు పండగ రోజున హైదరాబాద్లో కుటుంబంతో ఉన్నప్పుడు హడావుడి చేసి నోటీసు లు ఇంటికి తగిలించడం ఏంటని ప్రశ్నించారు. మాజీ మంత్రి టార్గెట్గా డైవర్షన్ పాలిటిక్స్ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక కుట్రలు చేస్తున్నారు అని తెలిపారు.ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీని బెదిరించాలనుకోవడం అవివేకం అని తేల్చి చెప్పారు పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి.టీడీపీ కూటమి ప్రభుత్వ కుట్ర రాజకీయాలకు పరాకాష్టగా తప్పుడు వాంగ్మూలంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ధ్వజమెత్తారు. ఉగాది పండగ కోసం తన కుటుంబంతో కలిసి కాకాణి గోవర్ధన్రెడ్డి హైదరాబాద్ వెళ్లినప్పుడు, కావాలనే ఆయన ఇంటికి నోటీసు అంటించి మర్నాడే విచారణకు రమ్మనడం అత్యంత హేయమని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ఆక్షేపించారు.

**నెల్లూరులో ఎప్పుడూ చూడని వికృత రాజకీయం:** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా సీనియర్ నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఈ వికృత రాజకీయాలు చూసి అన్ని వర్గాల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు అని చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కాలని కూటమి ప్రభుత్వం ఈ వికృత రాజకీయాలకు పాల్పడుతోంది.





డైవర్షన్ పాలిటిక్స్తో ప్రజల దృష్టి మళ్లించాలని ప్రయత్నం చేస్తోంది. కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, వారి ప్రజా వ్యతిరేక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతుంటే ఓర్చుకోలేక మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డిని టార్గెట్గా చేసుకుని ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాకాణి గోవర్ధన్రెడ్డి కుటుంబం దశాబ్దాలుగా నెల్లూరు రాజకీయాల్లో ఉంటోంది. అలాంటి వ్యక్తిని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టాలని చూస్తోంది అగ్రహం వ్యక్తం చేశారు. పొదలకూరు మండలంలో క్వార్ట్ మైనింగ్లో మాజీ మంత్రి కాకాణిని ఎలాగైనా ఇరికించి జైల్లో నిర్బంధించాలనే కుట్రతో మూడు నెలలుగా ప్రభుత్వం నానా అవస్థలు పడుతోంది. వారం క్రితం ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతన్ని బెదిరించి తప్పుడు వాంగ్మూలం తీసుకున్నారు. దాని ఆధారంగా కాకాణిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయనకు బెయిల్ రాకుండా ఉండేందుకు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీనిపై కాకాణి గోవర్ధన్రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో, ఆయన వేసిన క్వాష్ పిటిషన్ మీద విచారణ ఉన్న నేపథ్యంలో ఎక్కడ క్వాష్ అవుతుందోననే భయంతో ఆయనపై ఈరోజు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు అని మండిపడ్డారు.. ఇంకోపక్క గోవర్ధన్రెడ్డి రోజూ పార్టీ ఆఫీసుకే వసున్నా, పరారైపోయారని మీడియాలో ప్రచారం చేయిస్తున్నారు. అని తెలిపారు. ఏరోజుకారోజు ఈరోజే అరెస్ట్ చేస్తారని కూటమి నాయకులు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు.

**దురుద్దేశంతోనే నోటీసుల ప్రహసనం:** ఉగాది పండుగను కుటుంబంతో కలిసి జరుపుకునేందుకు కాకాణి గోవర్ధన్రెడ్డి హైదరాబాద్ వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు, కావాలనే పండగ రోజు, ఆదివారం





సాయంత్రం 6.30 గం. సమయంలో నెల్లూరులో ఆయన ఇంటికి వెళ్లారు. నోటీస్ ఇచ్చే నెపంతో తాళాలు పగలగొట్టి, ఇంటి గోడలు దూకే ప్రయత్నం చేశారు. చివరికి ఇంటి గోడలకు నోటీస్ అంటించి, మర్నాడు (సోమవారం) ఉదయం విచారణకు హాజరు కావాలని అందులో నిర్దేశించారు. నిజానికి శనివారం వరకు ఆయన ఇక్కడే ఉన్నా నోటీసులు ఇచ్చేందుకు పోలీసులకు తీరిక లేదు. కావాలని పండగ రోజు ఆయన్ను ఇబ్బంది పెట్టాలనే కుట్రతోనే హడావుడి చేసి వెళ్లారు. కాకాణి పారిపోయాడని ప్రచారం చేసుకుంటున్న కూటమి నాయకుల నోళ్లు మూయించడానికి ఆయన హైదరాబాద్లో కుటుంబంతో కలిసి పండగ చేసుకుంటున్న ఫొటోలను 7.30 గంటలకు అన్ని మాధ్యమాలకు విడుదల చేశారు. దీంతో హైదరాబాద్ వెళ్లిన పోలీసులతో బుధవారం తనకి వేర్వేరు పనులున్నాయని, గురువారం వస్తానని చెప్పినా వినుకోకుండా 24 గంటల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చి వచ్చారు. గురువారం నెల్లూరులోనే ఉంటారు.నోటీసులు గురించి కాకాణితో మాట్లాడినప్పుడు బుధవారం సాయంత్రా నికి లేదా గురువారం ఉదయం కల్లా నెల్లూరులో అందు బాటులో ఉంటానని స్పష్టంగా చెప్పారు. కావాలంటే పోలీసు లు గురువారం నెల్లూరు రావొచ్చని చెప్పారు. ఇలా అక్రమ కేసులు బనాయించి వైయస్సార్సీపీ నాయకులను, కార్యకర్త లను అడ్డుకోవాలని చూడటం అవివేకమే అవుతుంది. కాగా, తాము ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎ మ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూగ జీవాలకు

# నీరు అందిద్దాం

**:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఏప్రిల్01 సూర్య న్యూస్ :** మూగ జీవాలకు నీరు అందివ్వడం మనందరి బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య)అన్నారు.జగ్గయ్యపేట



మండలం, అన్నవరం గ్రామంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం నిర్మిస్తున్న పశువులకు తాగునీరు ఏర్పాటు చేయడానికి పశువుల నీటి తొట్టెలు, గోశాలలు, గోకులాలు అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ నీరు ఉంటేనే జీవకోటి మనుగడ ఉంటుందని ,మూగ జీవాలకు త్రాగు నీరు అందివ్వడం మన అందరి బాధ్యత ని,ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దోగుపర్తి విష్ణు, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కవి, సీతారాములు, శ్రీనివాసరావు, రమేష్ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీడీఓ, ఏపిఓ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సామాజిక భద్రతే

# ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా ప్రత్యేక అధికారి జి జయలక్ష్మి**


**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని,ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని,పేదల సేవే పరమావధి అన్న స్ఫూర్తితో లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి జయలక్ష్మిఅన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలనలో భాగంగా మంగళ వారం జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి విజయవాడ రూరల్, గొల్లపూడి రెండో సచివాలయం పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జయలక్ష్మిక్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారనిఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజే పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీకి కృషిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు,డీఎల్డీవో నిర్మల,ఎమ్మార్వో సునీల, ఎంపీడీవో మురళీకృష్ణ,ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, పంచాయతీకార్యదర్శి ఎం స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో పోటెత్తిన బోయకొండ

**భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ**

**చౌడేపల్లి ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రదేశ్ అటు కర్నాటక,తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్లి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలికర్మ వద్ద జంతుబలులను,అక్కడ గల సౌకర్యాలను, అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,



సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తే కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది,అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువుల జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్01 సూర్య న్యూస్** నందిగామ నియోజకవర్గం వీర్లపాడు మండలంలోని పొన్నవరం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)గరికపాడు శాస్త్రవేత్తలు



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని వ్యవసాయ పరిశోధనా స్థానం, రాగోలు నుంచి అభివృద్ధి పరిచిన వరి రకాలైన ఆర్జి.ఎల్ 7034 మరియు ఆర్జిఎల్ 7039 సిరి సంచుల పండించిన నూతలపాటి వీరనారాయణ క్షేత్రాన్ని మంగళవారం సందర్శించారు.ఈ శాస్త్రవేత్తలు సిరి సంచుల యొక్క దిగుబడి వాటి లక్షణాలను, వ్యాధి నిరోధక శక్తి, ఇతర గుణగణాలను పరిశీలించారు.ఈ సిరు సంచుల క్షేత్ర సందర్శన లో భాగంగా ఆర్జిఎల్ 7034 ఆర్జి.ఎల్ 7039 రెండు రకాలు అధిక దిగుబడి రావటాన్ని గమనించారు ఈ రెండు వరి సిరి సంచుల పట్ల రైతు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో పార్వేట ఉత్సవం



**లింగాల ఏప్రిల్ 01సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో లింగాల గ్రామంలోని మహిళలు పురుషులు చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో రామాయణం పారాయణం చేస్తూ సరదాగా గడిపారు ఉగాది పార్న రోజున ప్రతి సంవత్సరం ఇలాగనే జరుపుకుంటామని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

## వాడపల్లి ఏడువారాల వెంకన్నకు లక్ష విరాళం

**ఆత్రేయపురం ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం అందజేశారు.కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన ఏడు వారాలు ఏడు



ప్రదక్షిణాలు ఏడు శనివారాలుగా పిలవబడుతున్న, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అలాగే అన్నదానానికి, అమలాపురం కు చెందిన డవలపర్స్ స్వామినాయుడు , శిరీష దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి1,11,600 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు. అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

### పాలేటిలో గల్లంతయిన యువకుని

# మృతదేహం లభ్యం

**జగ్గయ్యపేట ఏప్రిల్ 01 సూర్య న్యూస్** పాలేరులో ఈతకని వెళ్లి గల్లంతయిన యువకుని మృతదేహం మంగళవారం ఏటిలో దొరికినట్లుగా జగ్గయ్యపేట పోలీసులు



తెలిపారు.పట్టణ సమీపంలోని పాలేటిలో మహమ్మద్ ఫైజాన్( 22 ) సోమవారం సాయంత్రం స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వెళ్లి ఏరులో గల్లంతయ్యాడు. బయటకు లాగేందుకు ప్రయత్నించి స్నేహితులు విఫలమయ్యారు.భాషిత్ అనే యువకుడు జగ్గయ్యపేట పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు.ఫైజాన్ కోసం ఎస్సై రాజు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పోలీసులు గాలించారు.గల్లంతయిన యువకుడిది బీహార్ రాష్ట్రంలోని బడి శంఖ గ్రామం.అవివాహతుడు. ఉపాధి కోసం జగ్గయ్యపేట ప్రాంతానికి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం అతని ఆచూకీ పాలేరులో దొరికింది.పోస్ట్ మార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


## కొత్త పెన్షన్ అందించిన ఎంపీడీవో నగేష్ కుమారి



**విడవలూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్** విడవలూరు మండలం ఊటుకూరు పంచాయతీ కంచరపాలెం లో మంగళవారం నాడు విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కొత్త పెన్షన్ ను మొలతాటి .వరలక్ష్మమ్మకు అందజేశారు. ఈరోజు రేపు పెన్షన్ల పంపిణీ ప్రతి ఒక్కరికి అందించి పూర్తి చేయడం జరుగుతుంది.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కొవ్వూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** మండలంలోని కొవ్వూరు టౌన్ లో ఉన్న 9వ వార్డులోని మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో కొవ్వూరు ఎమ్మెల్యే



ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తారీఖున పెంచిన పెన్షన్లను ఇంటి వద్దకే అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కూటమినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ జాతర మహోత్సవాలు ముగింపు

### అన్నసమారాధన పాల్గొన్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ సమితి కంబాల శ్రీనివాసురావు

### లక్కీడ్రా లో 300ల మంది మహిళలకు పట్టుచీరలు ఉచితంగా పంపిణీ

**తూర్పుగోదావరి/ గోకవరం ఏప్రిల్ 01సూర్య న్యూస్:** కోరుకొండ మండలం బూరుపూడి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ



పాశాలమ్మ జాతర మహోత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సభ్యులందరూ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదలు స్వీకరించి, భక్తులకు పంపిణీ చేశారు. ఈ అన్న సమారాధనకు నాలుగు టన్నుల బియ్యాన్ని కంబాల శ్రీనివాసరావు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా క లక్కీ డ్రా చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లక్కీ డ్రాలో గెలుపొందిన 300 మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ లక్కీ డ్రాలో ముస్లిమ్ కి కూడా చీర వరించింది. ఈ సందర్భంగా



కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ధర్మ పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి కోసం ఏం చేయడానికి అయినా సిద్ధమన్నారు. ఎవరైనా తన వద్దకు సాయం కోసం వస్తే లేదనుకుంటా, వారి కష్టాన్ని తీర్చి తిరిగి పంపిస్తున్నన్నారు. కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధి లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మహిళల్లో హైందవ చైతన్య తీసుకురావడం కోసం బంగారు వరలక్ష్మి కానుక అనే కార్యక్రమం నిర్వహించి, లక్కీ డ్రా లో గెలుపొందిన మహిళలకు ఒక గ్రామం బంగారు రూపును ఉచితంగా పంపిణీ చేసామన్నారు. అలాగే పేదలకు ఉచితంగా బియ్యం, ఆలయాలకు దూప, దీప నైవేద్యాలు, నిరుపేదలకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం, ఈ విధంగా 18 రకాల ఉచిత సేవా కార్యక్రమాలను నిరుపేద ప్రజలకు ప్రతి నెల నిర్వహిస్తున్నామన్నారు. మన ధర్మాన్ని రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మన



భారతదేశంలో నివసిస్తున్న వారందరూ భారతీయులేనని, కులమతాలనే వివక్ష లేకుండా అన్న తమ్ముల్లాగా కలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, ఇనకోటి బాపన్న దొర, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆలయ ధర్మకర్త మేడిన ప్రసాద్, అడపా నరసింహమూర్తి, అడబాల గణపతి, వెంకటేశ్వరరావు, పచ్చారి నరసింహమూర్తి, వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, నాగ రమేష్, శ్రీమతి వీరాంజలి, కన్నారావు, రామారావు, బురయ్య, బత్తిన వీరాంజనేయులు, ప్రగడ ప్రబా, సత్తిబాబు, పెద్ద కాపు, కర్రి పురుషోత్తం, సురేష్ కుమార్, కరణం కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# 45వ డివిజన్లో అక్రమ నిర్మాణాలు..!

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్

**విజయవాడ ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** విజయవాడ భవానిపురం 45వ డివిజన్ కరెంట్ ఆఫీస్ రోడ్డు జోజి నగర్ 76-13-45 %ఎ%/8 ఎదురుగా అక్రమ నిర్మాణం చేపట్టారు



ఈ అక్రమ నిర్మాణానికి ప్లానింగ్ సెక్రటరీ ముందే తెలుసని బిల్డిం గ్ ఇన్స్పెక్టర్ తో మాట్లా డుకుని వేసుకోవాలని ప్లానింగ్ సెక్రెటరీ చెప్పినట్లు తెలుస్తోంది. కానీ ఈ ప్రాంతంలో మాత్రం ప్లానింగ్ సెక్రటరీ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి మధ్యవర్తిత్వం చేసి ఈ అక్రమ నిర్మాణానికి భారీగా ముడుపులు అందుకొని, ఈ అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా ఈ ప్రాంతంలో ప్రచారం జరుగుతుంది.విఎంసి ఆదాయానికి గండి కొట్టిన ప్లానింగ్ సెక్రటరీ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్థానికులు కోరుతున్నారు.

# ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఏప్రిల్ 01సూర్య న్యూస్:** రాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ముందు పురుషరూపం




ఎనకాల స్త్రీ రూపం కలిగి నిత్యం కాల మధ్య నుండి నీరు ప్రవహిస్తూ స్వయంభుగా వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు, బెంగుళూరుకు చెందిన వాడపల్లి భరద్వాజ సుజాత దంపతులు కలిసి జగన్మోహిని కేశవ గోపాల స్వామి అన్నదాన పథకమునకు రూ.5,000/- లు ఆలయ అధికారులకు అందజేశారు . ఆల్ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి, దాతలకు శ్రీ స్వామి వారి ఆశీర్వచనం చేయించి, శేష వస్త్రంతో సత్కరించారు.

### సన్నబియ్యం పథకాన్ని పేదలు

# సద్వినియోగం చేసుకోండి

### - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు సన్నం బియ్యం పథకాన్ని రేషన్ కార్డు దారులు సద్వినియోగం




చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వచౌక దుకాణం ఎర్రిపోతుల పెద్దులయ్య షాప్ నెంబర్ 7 లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేదలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రతి రేషన్ కార్డుదారుల ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులకు కూడా పంపిణీ చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు కొత్త రేషన్ కార్డులు గత పది సంవత్సరాల నుండి గాలికి వదిలేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణవేణి పాల్గొని మాట్లడుతు మండలంలో 14537 మంది లబ్ధిదారులు ఉండగా వారికీ 2,68,862 కేజీల సన్న బియ్యం అన్ని చౌక దుకాణాలలో తెలంగాణ పౌరసరఫరాల శాఖ ద్వారా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్నబియ్యం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బి. విజయ,పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, మండలంలోని చౌక దుకాణాల డీలర్లు,రేషన్ లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎనికేపాడు దగ్గర బుడమేరు అండర్ టన్నెల్ ను విస్తరించాలి

### సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ

### ఏలూరు కాలువ మీద బుడమేరు అండర్ టన్నెల్ ను పరిశీలించిన సాగునీటి సంఘాల సారధులు

**విజయవాడ ఏప్రిల్ 01 సూర్య న్యూస్** కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని ఏలూరు కాలువ ఆయకట్టు బుడమేరు ప్రధాన డ్రెయిన్ వల్ల వరదలతో మునిగిపోకుండా కాపాడటానికి ఎనికేపాడు అండర్ టన్నెల్ ను విస్తరించాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో గత సెప్టెంబరులో కురిసిన భారీ వరదలకు బుడమేరు





ప్రధాన డ్రెయిన్ ఉప్పొంగి విజయవాడ పట్టణంతో పాటు ఎనికేపాడు అండర్ టన్నెల్ దగ్గర నీరు కిందకు లాగక ఎగదట్టి ఏలూరు కాలువకు గండ్లుపడి ఎనికేపాడు ఆయకట్టులో 500 ఎకరాలు మొదటి పంట పూర్తిగా మునిగిపోయి చనిపోయిన నేపథ్యంలో అక్కడున్న రైతులు విధిలేని పరిస్థితిలో ఖరీఫ్ లో రైతులు వరి సాగు చేయగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి గత నెలలో తీసుకువెళ్ళి సాగునీరు కిందకు తీసుకురావటానికి సమన్వయం చేయమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కు స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు కొసరాజు రాంబాబు, కొమ్మారెడ్డి రాజేష్ కు సూచించగా వారు సమన్వయం చేసుకుని ఈ 500 ఎకరాలకు సాగునీరును సకాలంలో తీసుకువచ్చి సాగుచేసిన వరిపంటను రక్షించటం జరిగింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం ఎనికేపాడు ఆయకట్టుదారుల కోరిక మేరకు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు కొసరాజు రాంబాబు (బుద్ధవరం), కొమ్మారెడ్డి రాజేష్ (కాకులపాడు), యార్లగడ్డ రవిబాబు (గుడివాడ), డ్రైనేజి అసిస్టెంట్ ఇంజనీరు కె.శ్రీనివాస మూర్తిలతో కలిసి క్షేత్రస్థాయిలో ఎనికేపాడు గ్రామంలోని బుడమేరు 36 వ కి.మీ. ఏలూరు కాలువ కింద వున్న అండర్ టన్నెల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎనికేపాడు నుండి మాట్లాడుతూ బుడమేరు వరదలవల్ల ఏలూరు కాలువకు జరిగిన నష్టాన్ని అసెంబ్లీ వేదికగా గన్నవరం శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారని ఎనికేపాడు దగ్గర వున్న అండర్ టన్నెల్ బ్రిటీష్ కాలంలో 11 ఖానాలతో 4300 క్యుసెక్కులు వరదనీరు వెళ్ళటానికి నిర్మించారని, దీనిని 22 ఖానాలు విస్తరించి 15,000 క్యుసెక్కులు దిగువకు వరద నీరు వెళ్ళేలాగా చర్యలు తీసుకొనవలసిన అవసరం వుందని, 2014-19 లో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బుడమేరు డ్రైన్ ను వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు వరకు అభివృద్ధి చేయటానికి 506 కోట్లతో ఎస్టిమేట్ వేయటం జరిగిందని దీనిలో భాగంగా బుడమేరు ప్రధాన డ్రెయిన్ పూడిక తీయటం, కట్టలు బలపరచటం, ముస్తాబాద్ వద్ద వున్న రైల్వే లైన్ దగ్గర పాత కల్వర్టుల స్థానంలో కొత్త బ్రిడ్జ్ లు ఎనికేపాడు అండర్ టన్నెల్ విస్తరణ వుందని ఈ పథకాన్ని గత వై.సి.పి. ప్రభుత్వం పక్కన పెట్టమే కాకుండా విజయ వాడ పట్టణంలో అప్పటి శాసనసభ్యుల ఆధ్వర్యంలో బుడమేరు కట్టలను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు వేశారని, దీని వలన ఇటీవల వచ్చిన వరదలకు విజయవాడ పట్టణం అతలాకుతలం అవటమే కాకుండా కృష్ణా తూర్పు డెల్టాలో ఏలూరు కాలువ కూడా విధ్వంసానికి గురైనదన్నారు. ఈ సందర్భంగా ఎనికేపాడులోని 500 ఎకరాల పంటను కాపాడినందుకు ఆయకట్టుదారులు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు, సాగునీటి సంఘాల సమాఖ్య నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనికేపాడు మాజీ సర్పంచ్ కోనేరు శివరామ కృష్ణారావు (పెదబాబు), ఏలూరు కాలువ ఆయకట్టు ప్రముఖులు గోగం వెంకట బాలకోటేశ్వరరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, గోగం శ్రీనివాసరావు, పటాపంచల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 02 ఏప్రిల్, 2025

### ఆలూరు ,చిప్పగిరి,హోలహర్వి మండలాలను

# కరువు మండలాలుగా ప్రకటించాలి

- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బోయ మునిస్వామి

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** రవి సీజన్లో ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, చిప్పగిరి,హోలహర్వి



తదితరం మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బోయ మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో 2024 25 రవి సీజన్లో కరువు ప్రభావిత మండలాల జాబితాలో ఆలూరు నియోజకవర్గంలోనే మండలాలలో విస్మరించడం, నియోజకవర్గంలోని రైతులను విస్మరించటమని ఆయన ఎద్దేవ చేశారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వర్షాభావ పరిస్థితుల వల్ల, ఇక్కడ రైతులు పండించిన ప్రతి మిర్చి మొక్కజొన్న పొగాకు కందులు టమోటా చిరుధాన్యాలు వేరుశనగ మరియు ఇతర ప్రధాన పంటలు పూర్తిగా నష్టపోయాయని, దీన్ని పరిగణలోకి తీసుకోవటమే కాకుండా సాగునీటి కొరత కూడా ఇక్కడ అధికంగా ఉండటంతో భూగర్భ జలాలు సైతం క్షీణించాయని, తాగునీటికి సైతం ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. వీటన్నిటిని పరిగణనలోకి తీసుకొని ప్రస్తుతం విడుదల చేసిన కరువు మండలాలకు అదనంగా ఆలూరు నియోజకవర్గంలోని మండలాలను సైతం కరువు మండలాలుగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక సమస్యలు తెలుసుకుని కరువు మండలాల జాబితాలో ఆలూరు నియోజకవర్గాన్ని చేర్చకపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంజీవిని బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులతో

# రక్తదాన శిబిరం ఏర్పాటు

**సంకల్పం సేవలు అభినందినీయం కడియం సిఐ**

**రాజమహేంద్రవరం /కడియం ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంకల్పం ఆధ్వర్యంలో రాజమండ్రి



సంజీవిని బ్లడ్ బ్యాంక్ నిర్వాహకు లతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ శిబిరాన్ని కడియం సీఐ అల్లు వెంకటేశ్వరరావు, సంకల్పం వ్యవస్థాపకులు యడ్ల వరప్రసాద్, గంధం శంకర్, సత్య, భానుశ్రీ, సూరిబాబులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణాన్ని నిలుపుతుందని, హెల్మెట్ ధరించడం ద్వారా స్వీయ రక్షణతో ప్రాణం కాపాడుతుందని పేర్కొన్నారు. అలాగే రక్త దాతలకు హెల్మెట్లుతో పాటు ప్రశంసా పత్రం, సేవా పథకం అందించడం ఆలోచించదగ్గ విషయమని వాటిని సమాకూర్చిన తాడాల వీరబాబు జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు తాడాల వెంకట రమణ, సూర్యకుమారిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. హరిత సంకల్పం అధ్యక్షులు గాధ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ సంకల్పం సేవా సంస్థ ద్వారా ఇప్పటి వరకూ సుమారు 7,200 యూనిట్ల రక్తాన్ని సేకరించి, వివిధ బ్లడ్ బ్యాంక్ లకు అందించడం జరిగిందన్నారు. శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్సై దుర్గాప్రసాద్, గ్రామ సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, నర్సరీ అసోసియేషన్ సభ్యులు, సంకల్పం టీం సభ్యులు పాల్గొన్నారు.

### ప్రవీణ్ పగడాలకు ప్రగాఢ

# సానుభూతి తెలిపిన పాస్టర్లు

**బోగోలు మండలం లో నిరసన ర్యాలీ...పాల్గొన్నారు అన్ని సంఘాల క్రైస్తవులు**

**కావలి ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ఇటీవల హైదరాబాదులో జరిగిన ప్రవీణ్ పగడాల మరణాన్ని నిరసిస్తూ మండలంలోని అన్ని క్రైస్తవుల సంఘాలు మంగళవారం సాయంత్రం





నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలువురు క్రైస్తవుల పాస్టర్ లు మాట్లాడుతూ క్రైస్తవులు, అనుమానాస్పద మృతి ద్వారా చనిపోయిన ప్రవీణ్ పగడాల వృత్తి పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని చెప్పారు. పోలీసులు విచారణ సరిగా చేయలేదని, ప్రవీణ్ పగడాల మృతిలో పలు అనుమానాలు ఉన్నాయని వాళ్ళు ఆరోపించారు. కుల మతాలకు అతీతంగా ఉండాలని ప్రవచనాలు చేసిన ప్రవీణ్ పగడాలపై ఇంత కర్కస్యంగా దాడి చేసి చంపడం పై పలు క్రైస్తవ సంఘాలు మండిపడ్డారు... ప్రవీణ్ పగడాల ఒక ఉన్నతమైన పాస్టర్ గా ఎదిగి ఎన్నో ప్రవచనాలను బోధించి అనేక కుటుంబాలకు అండగా నిలబడిన మంచి వ్యక్తిని క్రైస్తవ సోదరులు కోల్పోయారన్నారు. ప్రవీణ్ పగడాలను తిరిగి తీసుకురాలేము అంటూ బావోద్వేగానికి గురయ్యారు.అయితే పోలీసులు ప్రవీణ్ పగడాల అనుమానాస్పద వృత్తిని చేదించి క్రైస్తవ మనోభావాలు దెబ్బ తినకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 16 పంచాయతీల పాస్టర్లు క్రైస్తవ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

### ఐరన్ చోరీకి సంబంధించి

# కేసు నమోదు

**మహానంది ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** రైల్వే కాంట్రాక్టర్ కు చెందిన ఐరన్ చోరీకి సంబంధించి కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. రెండు టన్నుల ఐరన్ చోరీకి గురైంది అని దాని విలువ రెండు లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని రైల్వే కాంట్రాక్టర్ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

### ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద

# కేటాయించిన లక్ష్యాలను సాధించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో చేపట్టే పనులపై ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓ, ఏపీడి లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల లక్ష్య ప్రగతి సాధనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ కింద పశువులకు నీటి తొట్ల నిర్మాణం, సేద్యపు నీటి కుంటలు, పంట కాలువలను పునరుద్ధరించడం, చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం, ఉపాధి వేతనదారుని దినసరి వేతాన్ని పెంచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి నుండే కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ, ఏపీడీలను ఆదేశించారు. పశువుల మంద గుంపుగా ఉన్న, నీటి వసతి ఉన్న ప్రదేశాలలో పశువులకు నీటితొట్ల పనులను ప్రారంభించాలన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల మండలం రాయమల్పాపురం గ్రామంలో జిల్లా ఇన్చార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిచే పశువుల నీటి తొట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. జిల్లాలో 537 పశువులకు నీటితోట్ల నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీ లాగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాకు నిర్దేశించిన 2,500 సేద్యపు నీటి కుంటల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు 20 శాతం ఉపాధి కూలీలు సేద్యపు నీటి కుంటల పనులకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. ఇన్ లెట్, అవుట్ లెట్, సిల్ట్ ట్రాప్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. అవుట్ లెట్ పనులకు







మెటీరియల్ నిమిత్తం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 9,560 కిలోమీటర్ల మేర పంట కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పంట కాలువ, ఫీడర్, సప్లై ఛానల్ సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి వేతనదారులకు 300 రూపాయలు కూలీ గిట్టుబాటు అయ్యేలా పొడవు, వెడల్పు లోతుతో కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంట కాలువ పనులను పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో 42 చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు విస్తృత స్థాయిలో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకటించిన దినసరి వేతన రేటు 300 నుండి 307 రూపాయల వరకు దినసరి వేతనం పొందేందుకు ఖచ్చితమైన మార్కొట్లు ఇచ్చి పనులు చేయించేందుకు మేట్లు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం రోజుగార్ దివస్ సందర్భంగా కూలీలకు ఆయా పనులకు సంబంధించిన మార్కొట్, దినసరి వేతనంపై ఖచ్చితమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో 75 లక్షల పది దినాలకు గాను 74.75 లక్షల పది దినాలు పూర్తి చేసి 99.67% సాధించారన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించడంలో ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల ఎంపీడీఓలు వెనుకబడి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. 9850 కుటుంబాలు వందరోజుల పని దినాలను పూర్తి చేసుకున్నారన్నారు. వేతన దారునికి చెల్లించిన సరాసరి వేతనము 249.90 రూపాయలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 854 పశువుల షెడ్లకు కాను 586 షెడ్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 268 షెడ్లు వివిధ దశలలో ఉన్నాయన్నారు. మంజూరైన 1017 సీసీ రోడ్లకు గాను 951 సీసీ రోడ్డును పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 1399 ఫారం పాండ్ల నిర్మాణాలకు గాను 95 పూర్తి చేసి మిగిలిన 1304 ఫారం పాండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 10,268 కిలోమీటర్ల పంట కాలువల పునరుద్ధరణ పనులకు గాను 9415 కిలోమీటర్ల పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు మంజూరైన 2900లో ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధికి గాను 2331 ఎకరాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

### ఏప్రిల్ 4న జరగనున్న రైతు సదస్సును

# జయప్రదం చేయండి - సిపిఐ

**హొళగుంద ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** ఏప్రిల్ నాలుగవ తేదీన కర్నూలులో జరుగుతున్న రైతు జాతీయ సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ దేవనకొండ ఆస్పరి ఆదోని




మిదుగాకు చెరిన జిపుజాత నందు సిపిఐ నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేంద్రయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య మండల సిపిఐ కార్యదర్శి బి.మారెప్ప కోరారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ నందు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రిగా వచ్చినప్పటికీ రైతు సమస్యలు మాత్రం అలానే ఉన్నాయని, తెదేపా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవి చేపట్టి దాదాపు సంవత్సరం కాబోతున్న ఇంతవరకు సూపర్ సిక్స్ పథకాలు కానీ రైతులకు జాతీయ ఉపాధి హామీ పనిలో కూలీలను ఏర్పాటు చేయటం కానీ ఇంతవరకు చేపట్టలేదని అన్నారు. రైతులకు 60 సంవత్సరాలు నిండిన తరువాత వారికి పింఛన్ పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అందుకే ఈనెల నాలుగవ తేదీన కర్నూలులో ఏర్పాటు చేయబోయే రైతు జాతీయ సదస్సును జయప్రదం చేయాలని రైతులకు వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి కృష్ణయ్య ఈఐటియుసి మండల కార్యదర్శి రంగన్న సిపిఐ నాయకులు వెంకన్న యూసుఫ్ నూర్ భాషా అశోక్ సిపిఐ మహిళా సంఘం నాయకురాలు భూలక్ష్మి, వనజమ్మ ,శేఖన్ బి, మెహ్రూన్ బి కౌసర్ భాను తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ లో ఉన్న తాళ్ళకేర గ్రామ...

# ఆరోగ్య కేంద్రాల పనులు ప్రారంభించాలి

**జంగమ్ కుల ప్రజలకు సంబంధించి శంశనవాటికను చూపించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం**

**రాయదుర్గం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలం లో తాళ్లకెర గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వంలో రెండు, విలేజ్ హెల్త్ క్లీనిక్లు ప్రారంభమైన ఇప్పటివరకు ఎలాంటి





పనులకు నోచుకోలేదు, పునాది గోడలకీ లక్ష రూపాయలు కూడా ఖర్చు కానీ దానికి నాలుగు లక్ష రూపాయలు ఖర్చు అన్నీ అధికారులు చెప్తున్నారు దీంట్లో వాస్తవాలు ఏంటి అవాస్తవాలు ఏంటి అన్నీ అధికారులు తేల్చాల్సిన సందర్భం ఉంది వీటి పై సమగ్ర విచారణ చెప్పటి చర్యలు తీసుకోవాలని. అదేవిధంగా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసే చర్యలు మొదలు పెట్టాలని తెలియజేయడం. జరిగింది.రకరకాల వ్యాధులతో ఇక్కడి ప్రజలు హాస్పిటల్ కి వెళ్లే లోపే చనిపోతున్నారు, గ్రామస్థాయి ఆరోగ్య కేంద్రాలు పటిష్టంగా వైద్య సదుపాయాలు లేకపోవడంతో రకరకాల వ్యాధులతోన డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ లతో ప్రజలు వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు సకాలంలో వారికీ సరైన వైద్యం అందక ప్రాణాల వదులుతున్న సందర్భాలు లెక్క పోలేదు గత వైసిపి ప్రభుత్వంలో ఏవైతే గ్రామస్థాయి ఆరోగ్య కేంద్రాలకు అనుమతులు లభించాయో, వాటిని పూర్తిస్థాయిలో అరోగ్య కేంద్రాలను నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కొరడం జరిగింది. అదేవిధంగా తాళ్లకేర గ్రామములో జంగమ కూల ప్రజలు దాదాపు 60 కుటుంబాలు ఉన్నాయి వీరికి ఇప్పటి వరకు శంశన వాటికనె లేదు తక్షణమే గ్రమ పరిధిలో సర్వ్ నెంబరు 17 లో శంషాన వాటికను ఏర్పాటు చేసుకునే విధంగా అయ కుల ప్రజలకు కేటాయించాలని అనంతపురం జిల్లా కలెక్టరు ను కోరడం జరిగింది.

# వారం రోజుల్లోగా పైలట్ గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయండి

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే**

**నరసరావు పేట ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** జిల్లాలో 25 పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వే వారం రోజుల్లోగా అధికారులు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. వాస్తవ భూ హక్కుదారుల సమాచారాన్ని సర్వేలో నమోదైన వివరాలను సరి చేసి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలన్నారు.స్థానిక కలెక్టరేట్ లో రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖల



అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రెండవ దశ గ్రామాల ఎంపిక పూర్తి చేసి గ్రామ సరిహద్దులు నిర్ణయించే కార్యక్రమం ప్రారంభించాలన్నారు. రేషన్ కార్డు దారుల ఈ కేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నారదముని, ఆర్డీవో మధులత, సర్వే ఏడీ భానుకీర్తి, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణకు మరింత చర్యలు చేపడతాం

**గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి**

**ధర్మవరం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు మరిన్ని చర్యలు చేపడతామని గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం రైల్వే స్టేషన్ స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైల్వే నిర్మాణ పనులను ప్లాట్ఫారము, విశ్రాంతి గది, బుకింగ్ కౌంటర్, తదితర వాటిని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు.





అనంతరం ప్లాట్ఫారం వద్ద డ్రైనేజ్ నీరు బయటకు వస్తున్నాడంతో ప్రయాణికులు దుర్వాసన భరించలేకపోతున్నారని రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు భీమనేని ప్రసాద్ నాయుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన అధికారులు ధర్మవరం రైల్వే స్టేషన్ లో అన్ని సమస్యలను తప్పక పరిష్కరిస్తామని వారు స్పష్టం చేశారు. ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణ కోసం 7.50 కోట్లకు గాను పేస్-1 కింద రూ.3.50 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రైల్వే స్టేషన్ లో జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ భవనాలు చాలా పాతవి కావడంతో వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించడానికి నిధులు కూడా మంజూరు కావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే టెండర్లను పిలిచి నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. రైల్వే ఆసుపత్రి నిర్మించడానికి విశేష కృషి చేస్తున్నామని, విశ్రాంతి గదిలో ,ప్రతి ప్లాట్ఫారం వద్ద గల మరుగుదొడ్లు ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైల్వేటేషన్ నుంచి పుట్టపర్తి వెళ్లడానికి మరిన్ని బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గుడ్ సెట్ కొట్టాల వైపు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం బుకింగ్ కౌంటర్ ను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల కిందట గల కట్టడాలను మొత్తం తొలగించడం జరుగుతుందని 2.5 లక్షల రూపాయలతో కెపాసిటీ ట్యాంకులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యం కేంద్రం అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహానాయుడు కమర్షియల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీనియర్ సెక్షన్ సివిల్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ బాబూజీ రావు, ధర్మవరం స్టేషన్ వినియోగదారుల సలహా కమిటీ సభ్యుడు కాశీ విశ్వనాథ్, వంకదారి నాగరాజు, కోటి వెంకటేశులు, భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణపై స్పందించని వైయస్ జగన్మోహన్ రెడ్డి

# తన వైఖరి స్పష్టం చేయాలి

**రాయదుర్గం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ న్యాయమైనదని ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకి ఉందని తీర్పు వెలువడిన




నేపథ్యంలో దేశంలోని అన్ని వర్గాలు అన్ని పార్టీలు యావత్ ప్రపంచం ముక్తకంఠంతో స్వాగతించినది కానీ వైఎస్ఆర్సిపి అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం పెదవి విప్పలేదు. అలాగే నేడు ఎస్సీ వర్గీకరణ కోసం పరితపిస్తూ ముందుకు పోతున్న కుటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పైన విమర్శలు చేయడం సరైనది కాదని తెలిపారు ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ పట్ల వైఎస్ఆర్ సిపి పార్టీ వైఖరిని ఆ పార్టీ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో నీకు నీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి మాదిగల సిద్ధంగా ఉన్నారని తెలిపారు కొంతమంది దళారులను పోగుచేసుకునీ మాదిగ జాతిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు మీకు దళితుల పైన ప్రేమ ఉంటే ఇప్పటికైనా వర్గీకరణ పై జగన్మోహన్ రెడ్డి తన వైఖరి స్పష్టంగా మీడియా ముందుకు వచ్చి తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో %మీ్రా% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ %మీ్రా% అనంతపురం జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు మాదిగ %మీ్రా% జాతీయ నాయకులకు %ఖదీ% మధు మాదిగ, %మీ్రా% సీనియర్ నాయకులు సి .నరసింహులు మాదిగ %వీ్రా% జిల్లా ఉపాధ్యక్షులు మారెప్ప, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్నప్ప, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు శీన మాదిగ,సింగనమల నియోజకవర్గ ఇన్చార్జ్ ఓబులేష్, మాదిగ పెద్దపప్పూరు వాసు,భూపతి మాదిగ పామిడిలాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది మత్స్య సంపద స్థానికులదే

### కృష్ణానదిలో నిషేదిత అలివి వలలు వేసేవారిపై చర్యలు - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** కృష్ణానదిలో మత్స్య సంపదపై స్థానిక మత్స్య కారులకే పూర్తి హక్కు ఉందని, నిషేదిత అలివి వలలతో కృష్ణా నదిలో స్థానికేతరులు



గాలం వేయడం నేరమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున దళారులు తిష్ఠవేయడాన్ని , మత్స్య సంపదను కొల్లగొట్టడాన్ని తాము అంగీకరించేది లేదన్నారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుందని, ఈ ఏడాది కృష్ణానదిలో స్థానిక మత్స్యకారుల సంఘాలతో, జిల్లా మత్స్య శాఖ అధికారులతో కలిసి 2 లక్షల చేప పిల్లలను తన చేతులమీదుగా నదిలో వదిలామని, ఆ చేప పిల్లలు పెద్ద సైజ్ గా తయారు అయ్యి, వాటిని పట్టుకొని స్థానిక మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో నదిలో రెండు లక్షలు చేపపిల్లలు ఇటీవలే వదిలాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నదిలో అవి పెరిగిన తర్వాత స్థానిక మత్స్యకారులు పట్టు కోవడానికి అనుమతి ఉందని, ఇందుకు కృష్ణానది పరివాహక ప్రాంతంలో 1,200 మంది స్థానిక జాలర్లకు మత్స్య పరిశ్రమ శాఖ ద్వారా లైసెన్సులు కూడా ఇవ్వడం జరిగిందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు మండలం జంగంపాడు, బిజి నవేముల, పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, కొత్తపల్లి మండలంలో జానాల గూడెం, బలపాలతిప్ప, సంగమేశ్వరం ప్రాంతాల్లో విశాఖ జాలర్లు గుడారాలు వేసుకున్నారన్న సమాచారం ఉందని, వారు అలివి వలలతో నదిలో చేపలు వేటాడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారని, వెంటనే నంద్యాల జిల్లా మత్స్య శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయం దాడులు చేసి నదిలో అలివి వలలు వేసే స్థానికేతరులపై చర్యలు తీసుకోవాలని, స్థానిక మత్స్యకారులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

### వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య

# తలెత్తకుండా ఉండాలి

:ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ

**తూర్పుగోదావరి/ రాజానగరం ఏప్రిల్ 01సూర్య న్యూస్:** శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నియోజవర్గంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ కూడా నీటి




సమస్య రాకుండా చూడాలని అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అన్నారు. కూనవరం, గాదరాడ, కనుపూరు లలో నీటి సమస్యపై ఆయన సమీక్ష జరుపుతూ సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మంచి నీటి సమస్యను పరిష్కారానికి ప్రతిపాదనలు చేయాలని ఆయన అన్నారు. ముగ్గళ్ళ వాటర్ ట్యాంక్ కి 24 గంటల విద్యుత్ సరఫరా,ఇనగంటి వారి పేట కరెంటు సమస్యపై విద్యుత్ శాఖ ఏడిఈ తో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జంబుపట్నం, నరసాపురం, ముక్కినాడపాకలు, మల్లంపూడి, తోకాడ, పాత తుంగపాడు, రామేశం పేట, దివాన్ చెరువు, మిర్తిపాడు, చిన్న కొండేపూడి, సింగవరం నాగరత్నం కాలనీ ,సింగవరం ,బొబ్బిలంక సుబ్బారావు పేట లలో వాటర్ ట్యాంక్ నిర్మాణాలను ఆయన సమీక్షిస్తూ వెంటనే ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. కోటి కేశవరం బూరుగుపూడి నరసాపురం దోసకాయలపల్లి మునగాల లో ట్యాంకులు, పైపులై న్ ల నిర్మాణానికి టెండర్స్ ప్రక్రియ పూర్తయిన వెంటనే నిర్మాణం త్వరితగతన అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. అలాగే డిఎంఎఫ్ నిధులతో చక్రవార మండలం మంజూరైన బోర్ వెల్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆలస్యం చేయవద్దని అన్నారు. రఘుదేవపురంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం, చిన్న కొండేపూడిలో రోడ్డు పనుల వల్ల నిలిచిన పైప్ లైన్ నిర్మాణం లపై అధికారులతో చర్చించారు.నియోజకవర్గంలో లోని గ్రామాలలో రూ.12 కోట్లతో 19 పనులను చేపట్టారని అందులో 7.89 కోట్లతో పనులు పాక్షికంగా పూర్తి చేశారని మిగిలిన 5.58 కోట్ల తో మిగిలిన పనులు చేపట్టి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో....

# ఎన్టీఆర్ భరోసా వితంతువు పెన్షన్ పంపిణీ

**తూర్పుగోదావరి /సీతానగరం ఏప్రిల్ 01సూర్య న్యూస్:** ఇనుగంటి వారి పేట గ్రామంలో బిజెపి ఉపాధ్యక్షుడు సత్యం రామకృష్ణ , జనసేన పార్టీ, కొండేటి సత్యనారాయణ, ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం చనిపోతే అధికారులు పెన్షన్ నమోదు చేయగా మూడు నెలల కలిపి వితంతువు పెన్షన్ కూటమి ప్రభుత్వం మంజూరు చెయ్యడం జరిగింది. ఎన్డీఏ కూటమి నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచి పెన్షన్ దారులకు ఆనందాన్ని కల్పించిన కూటమి ప్రభుత్వం కి ధన్యవాదములు తెలియజేశారు. అలాగే దివ్యాంగుల ఫించన్ రూ.6 వేలకు పెంచడం, పూర్తి స్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్, కిడ్నీ తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు నెలకు రూ.10వేలు ఫించన్ ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి సాధ్యం అని ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం సమాజంలోనీ అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని, పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది సమాజంలోనీ పేద




మరియు బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్దులు మరియు బలహీనులు, వితంతువులు మరియు ఎంతగానో కృషి చేస్తున్న గౌరవప్రదమైన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ విస్తృత లక్ష్యాన్ని సాధించడానికి, సవాలుతో కూడిన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం పెదలకు అండగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మణికంఠ, సత్యం మదన్మోహన్, పంచాయతీ కార్యదర్శి, ఎంఎన్ఎస్ ,టిడిపి సీనియర్ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పించన్ల పంపిణీ

**బిక్కవోలు ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తేతల సుమ అధ్యక్షతన స్థానిక శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా నూతనంగా మంజూరైన పించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుల వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలంలో కొంతమందికి అర్హులైన సరే అనేక కారణాలు చూపుతూ పింఛన్ మంజూరు చేయలేదని అటువంటి వారికి కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి న్యాయం చేయడం జరిగిందని అందులో భాగంగా బిక్కవోలు మండలం లోని 39 మందికి నూతన పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమము నకు బిక్కవోలు మండల ఎంపీటీసీ సభ్యులు. సర్పంచులు. ప్రజా ప్రతినిధులు. ఎన్డీఏ నాయకులు. బిక్కవోలు మండల ప్రత్యేక అధికారి. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి. తాసిల్దార్. పంచాయతీ కార్యదర్శులు. మండల పరిషత్ సిబ్బంది అందరూ పాల్గొని ఉన్నారు.



### పెన్షన్లను అందజేసిన

# మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీ హరిబాబు

**చిలకలూరిపేట ఏప్రిల్ 01సూర్య న్యూస్** పట్టణంలోని మంగళవారం 23,25 వార్డుల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసి లబ్ధిదారులు పడుతున్న టువంటి ఇబ్బందులు వారి యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు, పారిశుధ్య పనుల నిర్వహణ గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు,స్థానికులు నీటి సరఫరా సమస్యను కమిషనర్ దృష్టికి తేవడంతో ఇటీవల పైపు లైన్ మరమ్మతుల కారణంగా మంచినీటి సరఫరా లో 4,నుంచి 5 రోజులు ప్రజలకు అసౌకర్యం కలిగిందని, ఎక్కడైనా గానీ పైపు లైన్ల్ మరమ్మతులు పూర్తి అయిన వెంటనే యధావిధిగా మంచి నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు,ఎక్కడైనా గానీ పైప్ లైన్ లీకులు ఏర్పడినట్లయితే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### రైతులు బ్యాంక్ లలో తీసుకున్న పంట రుణాలను

# మాఫీ చేయాలి:డి.రాజా సాహెబ్

**మద్దికేర ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** రైతులు బ్యాంక్ లలో తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. ఈనెల 4 వ తేదీన కర్నూల్ లో జరిగే జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన జీపు జాత మద్దికేర మండలాలలో ఎం.ఆగ్రహం పెరవలి. బసేనేల్లి. మదనంత పురం ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్న వస్త్రాలను అందించే రైతులను రక్షించాలంటే, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే రైతులకు బ్యాంకులలో ఉన్న అన్ని రకాల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కు పార్లమెంట్ లో చట్టం తీసుకురావాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 4న కర్నూల్ లో జరిగే జాతీయ రైతు సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు నియోజకవర్గ కార్యదర్శి సురేంద్ర కుమార్, గౌరవ అధ్యక్షులు కారన్న, మండల కార్యదర్శి సిద్ద లింగప్ప, నాయకులు నాగిరెడ్డి, హనుమన్న కోదండరాముడు బుజ్జన్న సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన పదిపరీక్షలు

### సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థులు

**హొళగుంద ఏప్రిల్ 01 సూర్య న్యూస్:–** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత కొద్దిరోజులుగా జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు కాస్త నేడు




ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ 1,2లు జగన్నాథం సత్యనారాయణ లు తెలిపారు. ఉగాది రంజాన్ వేడుకల సందర్భంగా సోమవారం జరగాల్సిన ఆఖరి పరీక్ష కాస్త ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం ప్రశాంతంగా ముగిసినట్లు వారు పేర్కొన్నారు. దీంతో అటు అధికారులు,ఇటు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు సైతం సంతోషాన్ని వ్యక్తపరిచారు. పబ్లిక్ పరీక్షలు ఘనంగా ముగియడంతో అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షల నిర్వహణ నందు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వాసుపత్రి సిబ్బందికి సైతం వారు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

### ఈనెల 4న కర్నూలులో నిర్వహించబోయే ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్)

# జాతీయ సదస్సును జయప్రదం చేయండి

### దేవనకొండలో ఏఐకెఎస్ ప్రచార జీపుజాత ప్రారంభం

**దేవనకొండ ఏప్రిల్ 01సూర్య న్యూస్ :** పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని, డాక్టర్ స్వామి నాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన కర్నూలులో నిర్వహించబోయే జాతీయ సదస్సు జయప్రదం చేయాలని ఆలూరు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచార నిమిత్తం జీపు జాత ను ఏపీ రైతు సంఘం





దేవనకొండ మండల కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవనకొండ మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. జీపు జాత ను జండా ఊపి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కర్నూలు జిల్లా రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల నాలుగవ తేదీన కర్నూల్ లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సదస్సులో భాగంగా రాష్ట్ర, జాతీ య నేతలు మరియు వ్యవసాయ రంగ నిపుణులు పాల్గొనను న్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని రైతులు ఈ సదస్సులో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు వై. నాగేశ్వరరావు, పి. ప్రసాద్, పి. రాజన్న, దస్తగిరి, రామాంజనేయులు, వీరాంజి, రఫీ, శంకర్,కోదండ, శ్రీనివాసులు, నాగేంద్ర, బలరాముడు,నరేష్, గోవిందు, అంజి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 02 ఏప్రిల్, 2025

# రాయచోటి లో అల్లరిమూకలు హల్చల్

**రాయచోటిలో రాడ్లు, కత్తులతో బాహాబాహీ**

**నలుగురు యువకులకు తీవ్ర గాయాలు**

**రామాపురం ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** రాయచోటి లో సోమవారం రాత్రి 11 గంటలకు అల్లరి మూకలు నడిరోడ్డుపై హల్చల్ చేశారు. శివాలయం కూడలి వద్ద ఇరు వర్గాలకు




చెందిన దాదాపు 40 మందికి పైగా యువ కులు కత్తులు, రాడ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఓ వర్గానికి చెందిన రియాన్ (21), దేశముఖ ఇమ్రాన్ (24),అహ్మద్(27) అజ్జీస్ (20) అనే నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. రంజాను పురస్కరించు కుని కొందరు యువకులు రాత్రి వేళ రహదారులపై కి ద్విచక్ర వాహనాల తో వచ్చారు. మరో వైపు శివాలయం కూడలి వద్దకు మరికొందరు ద్విచక్ర వాహనాల తో అక్కడికి చేరుకున్నారు.పాత కక్షల నేపథ్యంలో ఇరు వర్గాలు ఒక్క సారిగా పరస్పరం దాడికి దిగడంతో ప్రాంతం రణరంగంగా మారింది. కత్తులు,రాడ్లు, రాళ్లతో దాడులు చేసుకున్నారు. వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక సీఐ చలపతి తో పాటు లక్కిరెడ్డిపల్లె సీఐ కొండారెడ్డి తమ సిబ్బంది తో అక్కడికి చేరుకుని ఇరువర్గా లను చెదరగొట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇటీవల పట్టణంలో గంజాయి బ్యాచ్లు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు దృష్టి సారించట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు నెలల కిందట పట్టణం లో ని రవిహాల్ సమీపంలో ఇంటి బయట ఉంచిన కారుకు నిప్పుపెట్టిన కొందరు యువకులు ఈ గొడవలో ఉన్నారని.. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవడం స్థానికులు ఆరోపిస్తున్నారు.

## తుగ్గలి మండలాన్ని కరువు...

# మండలంగా ప్రకటించాలి

**వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్**

**తుగ్గలి ఏప్రిల్ 01 సూర్య న్యూస్** జిల్లాలో అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని ప్రభుత్వము కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమని వైఎస్ఆర్సిపి



జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ ఆవేదన చెందారు. మంగళవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం తుగ్గలి, రాతన, అమీనాబాద్, ఉప్పర్లపల్లి తదితర గ్రామాలలోనే నల్లరేగడి పొలాల్లో రబీ కింద సాగుచేసిన పప్పు శనిగ,పత్తి, జొన్న తదితర పంటలు పూర్తిగా దిగుబడి రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయారని ఆయన అన్నారు.కనీసం ఈ ప్రాంతానికి ఎలాంటి సాగునీరు లేదని,మొత్తం వర్షాధారం పైనే ఆధారపడి రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని అన్నారు.అయితే ప్రభుత్వం తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి కరువు మండలంగా ప్రకటించేదాకా రైతులతో కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు.

## బిజెపిలోకి వచ్చిన తర్వాతే మాకు ఎంపీటీసీలుగా

# గుర్తింపు వచ్చింది

**వైకాపాలో మద్దతు ఇచ్చిన ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి శేషు కుమారి**

**మమ్మల్ని గాలికి వదిలేసింది అందుకే పార్టీ మారాం**

**వైకాపా పాలనలో ప్రజా సమస్యలు మాట అటుంచి మా సమస్యలు మేము పరిష్కరించుకోలేకపోయేవాళ్ళం**

**బిక్కవోలు ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా



పరిషత్ అధ్యక్షురాలు తేతలు సుమ మరియు బిజెపి ఎంపీటీసీ పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిక్కవోలు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీటీసీలు కొర్ల చక్కెర రావు, జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండపు శాంతి శ్రీలక్ష్మి, సువర్ణ లత, చిన్నం వీర రాఘవరెడ్డితో కలిసి బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ మీడియాతో మాట్లాడుతూ వైసిపి లో ఉండగా మాకు ఎటువంటి గుర్తింపు లేకుండా పోయిందని అందుకే బిజెపిలో చేరామని మేము డబ్బులకు అమ్ముడుపోయామని కొందరిని బెదిరించి బిజెపిలో చేర్చుకున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని తామే ఇష్టపూర్వకంగా బిజెపిలో చేరినట్లు తెలియచేసారు.ఎంపీటీసీ చిన్నం వీరరాఘవరెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీగా ఎన్నికై మూడున్నర సంవత్సరాలు అయిందని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎంపీటీసీగా తనకు ఓ గుర్తింపు లభించిందన్నారు.వైసిపి పాలనలో తనకు ఎలాంటి గుర్తింపు ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వ కాలంలో కనీసం ఎమ్మెల్యే ని కలిసేందుకు కూడా వీలు అయ్యేది కాదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ఎంపీటీసీగా ఎన్నికైతే మా సమస్యలను కూడా మేము పరిష్కరించుకోలేకపోయే వాళ్ళమని వాపోయారు. మేము ఎవరు ఎటువంటి ప్రలోభాలకు లొంగలేదని ఇష్టపూర్వకంగానే బిజెపిలో చేరామని ఆయన తెలిపారు.ఎంపీటీసీ తొండపు శాంతి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎంపీటీసీగా గెలిచినాటినుండి ఇప్పటివరకు తమ పదవికి న్యాయం చేయలేదని, పార్టీ మారితే తమకు తగిన గుర్తింపు వస్తుందని, ప్రజా సమస్యలను పరిష్కరించవచ్చు అనే ఆలోచనతోనే పార్టీ మారినట్లు ఆమె చెప్పారు.ఎంపీటీసీ గొర్రెల భాగ్యలక్ష్మి,మరో ఎంపీటీసీ జంపా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎంపీటీసీ లందరూ పూర్వపు ఎంపీపీ జ్యోతిర్మయి శేషు కుమారి కి మద్దతుగా నిల్చమని అయితే ఆమె మధ్యలోనే విడిచి పెట్టేసారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆమె రాజీనామా చేసి వెళ్లిపోయి ఎంపిటిసి లందరూ ఏమయ్యారనే ఆలోచన కూడా చేయలేదని దీంతోనే తాను పార్టీ మారినట్లు తెలిపారు.ఎంపీటీసీ కొర్ల చక్ర రావు మాట్లాడుతూ పూర్వం తెలుగుదేశం పార్టీలోనే ఉండేవాడిని అనంతరం వైసీపీలో చేరి ఎంపీటీసీగా గెలుపొందనన్నారు. అయితే తనకు ఎంపీటీసీగా వైసీపీలో విలువ లేకపోవడంతోనే పార్టీ మారినట్లు తెలిపారు.

# ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**అభివృద్ధిలో రాయదుర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం....ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**సజావుగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం...ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉంది**

**వేసవికాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు...జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**రాయదుర్గం ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి విప్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయానికి చెందిన కళ్యాణమండపంలో ప్రజల నుంచి వారు ఆర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలు విప్, జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అభివృద్ధిలో రాయదుర్గం నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాళ్లకెర గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇళ్లు, పెన్షన్లు కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామంలో ఒక కోటి 47 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్లను మంజూరు చేస్తామన్నారు. పీహెచ్సి భవనం, సబ్ సెంటర్ పునర్నిర్మాణం చేస్తామని, ఇల్లు, స్థలం లేని వారికి ఇల్లు, స్థలం అందించేలా చూస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో స్థలం, ఇల్లు లేని వారు ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని, పేదరికం లేని సమాజ నిర్మాణాన్ని సాధించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండాలని ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ



కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారన్నారు. గ్రామాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయొచ్చు, అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేది చూసుకొని ప్రభుత్వం నుంచి సహాయం చేసే ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఈరోజు ప్రభుత్వ విప్ తో కలిసి పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత లబ్ధిదారుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం కావాలంటే చేయడం, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతోంద న్నారు. ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా చేపట్టడం జరుగుతోందని, పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఏ గ్రామంలోగానీ, ఏ పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా ప్రతిరోజు ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. వేసవికాలంలో ఎటువంటి సమస్య లేకుండా తాగునీటిని అందించడంతోపాటు సీజనల్ వ్యాధులు



ప్రబలకుండా గ్రామాల్లో ఎలాంటి నీరు తాగుతున్నారు అనేదానిపై నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని హెల్త్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కరువు జిల్లాలో ఎక్కడ వర్షం పడుతుందో అక్కడే నీటిని నిలబెట్టేలా వాటర్ స్టోరేజ్ స్ట్రక్చర్స్ ని కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఆ తరువాత గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెకు విప్, జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఏడు రోజుల్లోగా పశువుల నీటి తొట్టెను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు రామప్పకు చెందిన పశువుల షెడ్ ను విప్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన పశువుల షెడ్ ను ఉపయోగించుకోవాలని రైతుకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పర్యటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ చొరవతో అండర్ గ్రౌండ్...

# డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ప్రారంభం

**ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే.చిన్న, మండల కార్యదర్శి ఎం. రాజు లు హర్షం**


**మంత్రాలయం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మంచాల గ్రామంలోని రామచంద్ర నగర్ దళితవాడ 14వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



వ్యవస్థ నిర్మాణాన్ని ఏఐవైఎఫ్ చొరవతో పనులు ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే .చిన్న మండల కార్యదర్శి ఎం. రాజు లు ఆనందాన్ని వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్ర నగర్ కాలనీలో ఇంకా ఆరు వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాన్ని ప్రారంభించాల్సి ఉంది అని అడగగా మండల ఏఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారీ వెంకట్ రాముడు ఒక వీధి తర్వాత మరొక వీధిలో ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఇన్చార్జి వరదరాజు , ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు ఎం .మనోజ్, సాలెం రాజు, డి. కేశవ్, అబ్రహం, దినేష్, రాజేష్, లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల మేట్ల సదస్సును జయప్రదం చేయండి

**గోరంట్ల ఏప్రిల్ 01సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని శ్రీ మాధవరాయుని దేవస్థానం నందు బుధవారం జరగబోవు ఉపాధి కూలీల మేట్ల సదస్సును జయప్రదం చేయాలని



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేష్ లు కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేట్లు ఉపాధి కూలీల తో పాటు అదనంగా పనిచేస్తున్నారు. అదనపు పనిని గుర్తించి మేట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను హాజరు పరచడం , కొలతలు , మస్టర్లు వేయడంలో మేట్ల పాత్ర కీలకం. అందుకు రేపు జరిగే మేట్ల సదస్సులో మేట్ల సమస్యలు గుర్తించి చర్చించి మేట్ల సంఘాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆప్కాస్ రద్దు ప్రతిపాదన ఉపసంహరించాలి

**మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి :సిఐటియు**

**డోన్ ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ఆప్కాస్ రద్దు ప్రతిపాదన ఉపసంహరించాలని,మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య, కుల్లాయప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆప్కాస్ రద్దు ప్రతిపాదనను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం మస్టర్ పాయింట్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంచార్జ్




శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ గారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గం ది.6.2.2025 వ తేదీన జరిగిన సమావేశంలో ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు పొరుగు సేవల కార్మికుల నియామకాలను వివిధ ప్రభుత్వ శాఖలకు అధికారం ఇవ్వాలని తీర్మానించినట్లు వచ్చిన పిడుగులాంటి వార్త ఆప్కాస్ ఉద్యోగులలో మరియు ప్రజారోగ్యం,పర్యావరణ పరిరక్షణకు తమ ప్రాణాలొడ్డి పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులలో భయాందోళనలను రేకెత్తించిందని ఆప్కాస్లో నమోద్కెన వారు సుమారు లక్ష మంది ఉంటే అందులో దాదాపు 45 వేల మంది మన మున్సిపల్ కార్మికులే వున్నారని గత వైసిపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే 6 నెలల్లో కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని,సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని హామీలను ఇచ్చిందని కాని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆప్కాస్ ను తెచ్చిందని అయితే ఆప్కాస్ వల్ల కార్మికులకు ప్రైవేటు ఏజెన్సీల బెడద లేకుండా పోయిందని ప్రతి నెల జీతాలలో కోత లేకుండా 1 లేదా 2 వ తేదీలలో జీతాలు కార్మికుల చేతికి వస్తున్నాయని పిఎఫ్, ఇఎస్ఐ వాటా నిధులు దుర్వినియోగం కావడంలేదని ప్రైవేటు ఏజెన్సీల రోజువారీ వేదింపులు,బెదిరింపులు లేకుండా పోయాయన్నారు.ప్రైవేటు ఏజెన్సీలకు అధికారాలు ఇస్తే కార్మికులకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని నిత్యం అభద్రతతో పనిచేయాల్సి వస్తుందని వేతనాలు సకాలంలో చెల్లించరని,పిఎఫ్,ఇఎస్ఐ నిధులు గోల్మాల్ అయ్యే ప్రమాదం కూడా ఉందని వారన్నారు.దళారీలు ఇష్టారాజ్యంగా మారుతారని కార్మికులు నిత్యం వేదింపులు,అక్రమ తొలగింపులు వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.కావున ఆప్కాస్ రద్దు ప్రతిపాదనలు వెంటనే విరమించాలని,ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని వారు అన్నారు.అదేవిధంగా ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని,గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవదానం,గోవిందు,ఏసు, ఆవులయ్య,చాపల రామాంజి,సిద్ధప్ప,చంద్ర, సురేష్,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల జీవితలను ప్రవేట్ ఏజెన్సీ లకు అప్పగించవద్దు

**సీఐటీయూ మండల కమిటీ డిమాండ్**

**చింతలపూడి ఏప్రిల్ 01 సూర్యన్యూస్:** ఆప్కాస్ ( ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ ) ను కొనసాగించాలని మున్సిపల్ కార్మికుల జీవితాలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు ) అనుబంధ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ రోజున చింతలపూడి నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ పావని ద్వారా రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు పి నారాయణ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు ఆప్కాసును కొనసాగించాలని, కార్మికుల జీవితాలు ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని ధర్నాలో నినాదాలు చేశారు. సిఐటియు మండల అధ్యక్షులు నత్తా వెంకటేశ్వరరావు ఈ ధర్నాకు నాయకత్వం వహించారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి ఎస్



నారాయణ మాట్లాడుతూ ఆప్కాసుని ఎత్తివేయాలని ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకుంటే కార్మికులను రెగ్యులర్ చేయాలని అనంతరం ఆప్కాస్ సేవలను ఆపివేయవచ్చని అంతేగాని మున్సిపల్ కార్మికుల జీవితాలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించినట్లయితే జీతాలు సక్రమంగా చెల్లించరని, కార్మికుల వద్ద నుండి రికవరీ చేసిన పీఎఫ్,ఈఎస్ఐ నగదు సక్రమంగా ఆయా సంస్థలకు చెల్లించరని, కార్మికుల జీవితాలతో ప్రైవేటు ఏజెన్సీలు చెలగాట మాడతారని అందుకే ఆప్కాస్ కొనసాగించాలని లేనిచో కార్మికులను రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు తానంకి విజయరాజు, వెలగాడి పద్మ, షేక్ సలీం, సోమయ్య, లావేటి వంశీ , బొచ్చ కృష్ణ, సిఐటియు నాయకులు ఆర్. ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం మున్సిపల్ శాఖ మాత్యులు పి. నారాయణ కి పంపవలసిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ పావని కి అందజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఎంపీడీవో తేజుష్ణా చేతుల మీదుగా

# పింఛన్లు పంపిణీ





**పామిడి ఏప్రిల్ 01సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేస్తానని కూటం ప్రభుత్వం ఆదేశాలు మేరకు మంగళవారం పామిడి మండలం కండ్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ఎంపీడీవో తేజోశ్న ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆ గ్రామమునందు పశువులకు ఉపయోగపడే తొట్టికి భూమి పూజ కూడా చేశారు అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టింది అందులో భాగంగానే గోగులం షెడ్లు పశువుల కు ఉపయోగపడే నీటితో కూడా ప్రారంభించారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలకు పశువుల తొట్లను కూడా అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీవో,సర్పంచు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం....

# గడువు పొడిగింపు

**అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** రాజీవ్ యువ వికాసం గడువును ఈ నెల14 వరకు గడువు పొడిగించారని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ/ఈడబ్ల్యూఎస్ వర్గాల యువతకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని తెలియజేశారు. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ. 50 వేలు నుండి రూ. 4 లక్షల వరకు ఋణం లభిస్తుందన్నారు. సబ్సిడీ శాతం ఎంచుకున్న పథకంపై ఆధారపడి ఉంటుందని, ఈ పథకం ద్వారా రూ. 50 వేలు వరకు 100% సబ్సిడీ, రూ. 50,001-1,00,000 వరకు 90% సబ్సిడీ, రూ. 1,00,001-2,00,000 వరకు 80% సబ్సిడీ, రూ. 2,00,001-4,00,000 వరకు బలహీన వర్గాలకు 70%, ఇతరుల కు 90% సబ్సిడీ కల్పిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షలు మించకూడదని, ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవ డానికి రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరిని సూచించారు. అర్హత కలిగిన యువతీ యువకులు https://tgobmmsnew.cgg.gov.in పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరినీ

# రెగ్యులర్ చేయాలి

**సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన ర్యాలీ**

**ధర్మవరం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** పట్టణంలోని సిఐటియు ఆఫీస్ నుంచి కళాజ్యోతి కాలేజ్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు





మండల కన్వీనర్ జే వి రమణ ,కో కన్వీనర్ టి అయుబ్ ఖాన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ చేస్తామని., సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేస్తామని హామీ లు ఇవ్వడం జరిగింది. ఈరోజు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర అని, పాలకులు చెపుతున్నారంటే అది కేవలం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పారిశుద్ధ్య, పరిశుభ్రత కారణంగానే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అనిచెప్పుకోవడానికి గాని చంకలు గుద్దుకోవడానికి గాని అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమంలో ఎస్ హైదర్ వలీ సిఐటియు నాయకులు, మున్సిపల్ పారిశుద్ధ కార్మిక పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం బాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, మరియు కమిటీ సభ్యులు, కార్మికులు ,ఇంజనీరింగ్ కార్మిక జిల్లా అధ్యక్షులు బొగ్గు నాగరాజు ,పట్టణ కమిటీ అనిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ని

# సద్వినియోగం చేసుకోండి

**అకాడమీ నిర్వాహకులు మాథ్స్ వినోబారెడ్డి**

**మిర్యాలగూడటౌన్ ఏప్రిల్ 01సూర్య న్యూస్** మిర్యాలగూడనియోజకవర్గంలోని పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్




ను ఏప్రిల్ 4 నుండి ప్రారంభి స్తున్నట్లు ఆచార్య ఐఐటి అకాడమీ నిర్వాహకులు మాథ్స్ వినోబారెడ్డి అన్నారు. ఎంతోమంది విద్యార్థులను జీరో నుండి హీరోగా మార్చిన మా ఆచార్య ఐఐటి అకా డమీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ లో మ్యాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బేసిక్స్ మరియు ఐఐటి,జే.ఈ.ఈ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు వారన్నారు మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 9848418201 కు కాల్ చేసి మీ యొక్క విద్యార్థిని,విద్యార్థుల పేర్లు ను నమోదు చేసుకోవాలని కోరారు.

# జిల్లాలోని 2,38,302 పింఛనుదార్లకు రూ.103.30 కోట్ల రూపాయల పంపిణీ

**లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఏప్రిల్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 38 వేల 302 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.30 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని సాయిబాబా సంజీవ నగర్ లో అరుణ జ్యోతి, శంకరమ్మ లకు వితంతు పెన్షన్లు, దేవర్ల నరసింహులు, భీమక్క, లలితా బాయి, రాగప్ప లకు వృద్ధాప్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ అందచేసే సమయంలో సర్వర్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా?? టెక్నికల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ పెన్షన్ లు సరైన సమయానికి ఇస్తున్నారా?? ఉదయం ఏ సమయానికి ఇస్తున్నారు ?? ఒకవేళ ఈ నెల మీరు పెన్షన్ తీసుకోకపోతే వచ్చే నెల రెండు పెన్షన్ లు కలిపి తీసుకోవచ్చు అని కలెక్టర్ పెన్షన్ దారులకు





అని అవగాహన కల్పించారు. దేవర్ల నరసింహులకు వృద్ధాప్య పెన్షన్ ను అందచేస్తూ కలెక్టర్ వారి కుటుంబం, పిల్లల గురించి అడిగి తెలుసుకున్నారు.. అతని ఇల్లు సరిగా లేకపోవడంతో ఇంటిని నిర్మించుకునేందుకు అతని నుండి దరఖాస్తు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఎవరికైనా ఇల్లు లేకపోయినా, గుడిసెలో ఉన్నా, ఇల్లు సరిగా లేకపోయినా, అలాంటి వారికి ఇల్లు మంజూరు చేసేందుకు దరఖాస్తులు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కరువు జిల్లాగా

# ప్రకటించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**

**రామాపురం ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** అన్నమయ్య జిల్లా తంబాళ్ళపల్లి నియోజకవర్గం లో ములకలచెరువు బస్టాండ్ దగ్గర రైతులతో ముఖాముఖి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి



కవుల రైతుల సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ అంజనప్ప రైతు సంఘం ఇన్చార్జి మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది అయితే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల పైన నిన్న జరిగినటువంటి కరువు జిల్లాల ప్రకటనలో అన్నమయ్య జిల్లా ప్రకటించకుండా పోవడం దారుణమని ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ 26 జిల్లాలలో కూడా అన్నమయ్య జిల్లా తీవ్రమైన కరువుతో కొన్ని నియోజకవర్గాల్లో అకాల వర్షంతో మరికొన్ని నియోజకవర్గాలలో రైతులు కరువుతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ఈ రవి సీజన్ ను అన్నమయ్య జిల్లాలో ఉండబడినటువంటి కరువు తీవ్రమైందని మేము రైతు సంఘం గా ప్రభుత్వాన్ని కోరుచున్నాము అయితే గతంలో జిల్లాలు ప్రకటించినప్పుడు అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉంటే 19 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది ఇప్పుడు మిగతా కరువు మండలాలుగా ప్రకటన చేయనటువంటి మండలాలు కూడా కరువు మండలముగా చేయాలని మేము ప్రభుత్వాన్ని రైతు సంఘం గా అడుగుతున్నాం అన్నమయ్య జిల్లాలో రాజంపేట కోడూరు ఆర్టికల్చర్ సంబంధించిన తోటలున్నాయి పీలేరు మదనపల్లి తంబాళ్ళపల్లి అగ్రికల్చర్ ఆర్టికల్చర్ అన్నీ కూడా తీవ్రమైన పంటలు ఇబ్బందులు పడుతున్నారు రాయచోటి ఒక మాదిరిగా మామిడి తోటలో మరి రకరకాల తోటలతో వేసుకున్న బోర్లు అన్ని ఎండిపోయి ఉన్నాయి ఈ రైతుల కు న్యాయం చేయాలంటే 30 మండలాలు కరువు మండలాలు చేసి రైతులను కాపాడని ఎడల రైతులు పెట్టిన పంటలు దిగుబడి రాక తగిన గిట్టుబాటు ధర లేక ఒకవైపున దోస మరి ఒక వైపున కరువు స పెట్టి లక్షలాది ఖర్చు చేసి అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల పరిస్థితిని ఈ ప్రభుత్వం గమనించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం అన్నమయ్య జిల్లాలో మెండుగా ఉన్నాయని ఈ సమావేశంలో ఆయన ప్రభుత్వానికి తెలియజేశారు కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా రైతులపై దయదాస్యనాలు వంచన యెడల తీవ్రమైన ఇబ్బందులు పడే రైతులు చాలా ఎక్కువగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం విన్నపం తెలియజేస్తున్నాం.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** పట్టణంలోని (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం) ప్రజా భవన్ లో లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అందించారు. మంగళవారం పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలానికి చెందిన లబ్ధిదారుడికి రూ.60 వేలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎంలపై చీటింగ్ కేసు

# నమోదు చేయాలి

**ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా**

**మణుగూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** గత సార్వత్రిక ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలపై చీటింగ్ కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మణుగూరు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల పై సంతకాల సేకరణ చేసి, అన్ని పోలీస్ స్టేషన్ల లో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం బట్టి విక్రమార్కల పై కేసులు పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చామన్నారు. అందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి సీఎం, డిప్యూటీ సిఎం లపై రేగా కాంతారావు ఆధ్వర్యంలో







బిఆర్ఎస్ నాయకులు చీటింగ్ కేసు పెట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల దృష్టిని మరలించేందుకు మొన్న హైడ్రా, ఇప్పుడు హెచ్.సి.యూ భూముల వేలం పేరుతో బుల్డోజరు పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి పై డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క పై పోలీసులు చీటింగ్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముత్యం బాబు, వట్టం రాంబాబు, కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, పోశం నర్సింహారావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, నుకారపు రమేష్, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపేందుకే

# సన్న బియ్యం పంపిణీ -ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి తెల్లకార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం, సమితి సింగారం పంచాయితీ లోని 9వ నెంబర్ రేషన్ దుకాణంలో మంగళవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన దొడ్డు బియ్యం తినలేక పేద ప్రజలు అవస్థలు పడ్డారని, రేవంత్ సర్కార్ సన్న బియ్యం







ధనికులే కాదు పేద ప్రజలు తిన్నలనే సంకల్పంతో పంపిణీ చేస్తున్నారని తెలిపారు. దొడ్డు బియ్యం కు సన్నబియ్యం కు వత్యాసం గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చేస్తుంటే, ప్రతిపక్షాలు కాంగ్రెస్ వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీతో పాటు రాబోవు రోజుల్లో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా మరిన్ని సరుకులు పంపిణీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రాఘవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు నిర్వహణ

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని పాత పోలీస్ కంట్రోల్ రూమ్ సమీపంలో ఉన్న దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశాయని తెలిపారు. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు కి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారన్నారు. ఈ ఏడాది పరీక్షలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఏ చిన్న ఘటన కూడా జరగకుండా జాగ్రత్తలు





పాటించాలని కలెక్టర్ విద్యాధికారులకు సూచించారు. తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. ఈ ఏడాది సమస్యాత్మక కేంద్రాలలోనూ ఏ చిన్న ఘటన జరగకుండా పరీక్షలు నిర్వహించామని కలెక్టర్ వివరించారు.

సూర్య
బుధవారం 02 ఏప్రిల్, 2025

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ
# జ్యోతుల మహోత్సవం

**హిందూపురం ఏప్రిల్ 01సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని ముద్దిరెడ్డి పల్లిలో శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుండి భక్తులు తలపై అమ్మవారి ప్రతిమతో కూడిన జ్యోతులు తలపై పెట్టుకుని నృత్యాలు చేస్తూ ముద్దురెడ్డి పల్లి నందు ఊరేగింపు చేశారు. ఈ మహోత్సవంలో ప్రత్యేక అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ముద్దిరెడ్డి పల్లి వాసులు తమ పూర్వీకుల సనాతన ధర్మమును ఆచరిస్తూ 500 సంవత్సరాల నుండి శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవంను కొనసాగిస్తున్నారని, అత్యంత కన్నుల పండుగ, నృత్య ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుందని అమ్మవారి పట్ల విశ్వాసంతో వందలాదిగా భక్తులు పాల్గొడం సంతోషాదాయకం అన్నారు. పుర ప్రజలకు శ్రీ చౌడేశ్వరి దేవి కృపా కటాక్షం, చల్లని దీవెనలు ఉండాలని, అందరికీ ఆయు ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త బండారు బాలాజీ, అధ్యక్షులు నాగరాజు, కౌన్సిలర్లు మహాలక్ష్మి, భారతి, టీడీపి నాయకులు పామిశెట్టి శేఖర్, నాగేంద్ర, హరీష్, వెంకటస్వామి, పల్లకుమార్, డి సి రఘునాథ్, మంచలమారుతి, పల్లాచంద్ర, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన
# శాసనసభ్యులు రోషన్ కుమార్

**చింతలపూడి ఏప్రిల్ 01 సూర్య న్యూస్** పశువులకు నీటి దాహర్తి తీర్చేందుకు చింతలపూడి మండలం యర్రగుంటపల్లి గ్రామం లో ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులతో నిర్మించబోవు నీటి తొట్టెలు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు ఆయనతో పాటు మండల %డ% పట్టణ కూటమి నాయకులు, చిట్లూరి ధర్మరాజు, మాటూరి వెంకటరామయ్య, రాజారెడ్డి, ఇసుక శ్రీను, శేషగిరి, అలాగే గ్రామ సర్పంచ్ తుల్లుమెల్లి రాణి, మాజీ జెడ్పిటిసి రాధా రాణి, మండల ఎంపీటీసీ కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా కూటమి నాయకులు, కార్యకర్తలు తో కలసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కేంద్రీయ విద్యాలయములో
# అడ్మిషన్లు ప్రారంభించండి


**తాత్కాలికంగా కేటాయించిన భవనములో తరగతుల నిర్వహించండి**

**అధికారుల సమన్వయ లోపముతో ఆలస్యమౌతున్న అడ్మిషన్ల ప్రక్రియ**

**నంద్యాల జిల్లా కలెక్టర్ సమస్యను పరిష్కరించండి**

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త(ఇంచార్జి )డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి డిమాండ్**

**డోన్ ఏప్రిల్ 01 సూర్య న్యూస్** పట్టణములో కేంద్రీయ విద్యాలయం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలని, తాత్కాలికంగా కేటాయించిన ఐ టి ఐ నూతన భవనములో తరగతుల ను నిర్వహించి, విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలని డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త(ఇంచార్జి )డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోన్ లో గత ప్రభుత్వ హయములో మంజూరు అయినప్పటికి, ఇప్పటి వరకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదు దీనికి కారకులు ఎవరు? కూటమి ప్రభుత్వం అధికారములో కీ వచ్చిన తరువాతైన అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతాయి అనుకుంటే అధికారుల సమన్వయ లోపముతో, స్థలం నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారులకు అప్పగించాలని స్థానిక తహసీల్దార్ గారు అడిగితే ఈ స్థలం మాకు కాదు ఇవ్వాలసింది, మాకు సంబంధం లేదు మీరు కేంద్రీయ విద్యాలయ అధికారులకు సరెండర్ చేయాలని చెప్పడముతో, కేంద్రీయ విద్యాలయ అధికారులతో మాట్లాడ డముతో వారు వచ్చి స్థలాన్ని చూసి అందులో కరెంట్ స్థంబాలు ఉన్నాయి వాటిని తొలగించాలని సూచించడం జరిగింది దీనితో విద్యుత్ శాఖ అధికారులకు లెటర్ రాస్తే, వారు పరిశీలించి వాటిని తొలగించడానికి దాదాపు 9 లక్షల దాకా ఖర్చు అవుతుందని చెప్పడముతో ఈ విషయాన్ని కలెక్టర్ గారి దృష్టి కీ తీసుకొని పోవడం జరిగిందని, అధికారులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఈ విదంగా అధికారులు మధ్య సమన్వయ లోపముతో ఆలస్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయములో ప్రవేశాలు జరిగితే 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి తరగతికి 40 మంది విద్యార్థుల ను తీసుకుంటే దాదాపుగా 200మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఒక వేల ప్రవేశాలు జరగకుంటే 200 మంది విద్యార్థులు నష్టపోతారని వారు అన్నారు. కావున అధికారుల సమన్వయ తో ముందుగా తాత్కాలిక భవనములో నడపాలని, వెంటనే నంద్యాల జిల్లా కలెక్టర్ గారు స్పందించి సమస్యను పరిష్కరించండానికి సంబంధిత అధికారుల కు ఆదేశాలు ఇవ్వాలని,వారు డిమాండ్ చేశారు.



# పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తాం

**గుమ్మగట్ట సభలో ప్రభుత్వ విప్ కాలవ**

**రాయదుర్గం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కంటున్న పేదరికంలేని సమాజాన్ని రాయదుర్గంలో నిర్మిస్తామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. వెనుకపడ్డ ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని మంగళవారం పించన్ల పంపిణీ సందర్భంగా గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంలో జరిగిన సభనుద్దేశించి మాట్లాడారు. కలెక్టర్ వినోద్ కుమార్ తో కలసి ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్దులకు, వికలాంగులకు పించెన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభలో మాట్లాడుతూ.రాయదుర్గం ప్రాంతాభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ను కోరారు. స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తామని, అర్థాంతరంగా ఆగిన సబ్ సెంటర్ పుర్తి చేస్తామని వెల్లడించారు. అంతర్గత సిమెంట్ రహదారులు, మురుగు కాల్వల ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అర్హులకు పించన్లు, పక్కా గృహాలు, ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరారు. ఇంటి స్థలాలు ఉన్నవారికి తొలి దశలో పక్కా ఇంటి నిర్మాణాలు చేపడతామన్నారు. స్థలాలు లేనివారికి స్థలాలు మంజూరు చేశాక ఇల్లు నిర్మాణనాలు చేస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేనివారు ఉండరాదన్న సీఎం కలలు సాకారం దిశగా అడుగులు వేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వీలైనంత వరకు ఎమ్మెల్యే ప్రతిపాదనను పరిష్కారించేలా చూస్తానని హామీ ఇచ్చారు. తన ప్రాంతాభివృద్ధికి సహకరిస్తానన్న కలెక్టర్ కు కాలవ కృతజ్ఞతలు తెలియచేశారు. సమావేశంలో జెడ్పీ సీఈవో రామచంద్ర రెడ్డి, డిపివో నాగరాజు, డిడబ్ల్యూ ఎంఏ ప్రాజెక్టు అధికారి సలీం బాషా, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడివో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా
# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాటు

**సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానం**

**ఈ ఏడాది 8500 ఫారం పాండ్స్, 300 పశువుల తొట్టెల నిర్మాణానికి చర్యలు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 01 సూర్య న్యూస్ :**








జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరంలో సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ వివరిస్తూ 2.14 లక్షల కుటుంబాలకు 89 లక్షల పనిదినాలు కల్పించి రూ.250 కోట్ల వేతనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మెటీరియల్ పేమెంట్ క్రింద రూ.144.50 కోట్ల ఖర్చుతో సి.సి రోడ్లు, గోకులాలు, పారం ఫాండ్స్, ప్లాంటేషన్ తదితర పనులను చేపట్టడం జరిగిందన్నారు. రూ.78 కోట్లతో సుమారు 119.72 కిలోమీటర్ల మేరకు రహదారులు నిర్మించి కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలించిందన్నారు. కూలీలకు రోజు వేతనం సగటున రూ. 286/- రూపాయలు కల్పించి, కర్నూలు జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. కుంటలు, చెరువులలో పూడిక తీత పునరుద్ధరణకు సంబంధించి 1496 పనులు చేపట్టి 149.60 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.17.03 కోట్లను కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందన్నారు. %బాజ రా% చిన్న/సన్నకారు రైతుల పొలాల్లో 981 పంట కుంటలు నిర్మించి రూ.11.77 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. సుమారు 6273 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీసి తద్వారా రూ. 92.91 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. పశువులకు సుమారు 751 గోకులాలను నిర్మించి రూ.11.50 కోట్లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.5.86 కోట్ల ఖర్చుతో 2186 రైతుల పొలాలలో 3774 ఎకరాలలో మామిడి, బత్తాయి, సపోటా, మునగ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం చేపట్టడం జరిగిందన్నారు..2025-26 సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాల వివరాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యత లో భాగంగా రాబోయే 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కోటి రూపాయలతో 300 పశువుల తొట్టెల నిర్మాణాలను ఏప్రిల్ 10 వ తేది లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రూ.54 కోట్లతో, 12 లక్షల పనిదినాలు కల్పించి 8500 సేద్యపు నీటి కుంటలు/ పంట సంజీవిని పనులు మే 31వ తేది లోపల పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 138 చెరువులు/కుంటలు పూడికతీత, పునరుద్ధరణ పనులు, సుమారు 3000 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీత పనులకు రాబోవు 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కూలీలకు రోజు వేతనం సగటున 307/- రూపాయలు నిర్దేశించి, రాబోవు సంవత్సరంలో 300 కోట్ల రూపాయలు వేతన రూపంలో ఖర్చు చేయడానికి లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.


## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు
# అధికారులతో కలిసి పంపిణీ

**చింతలపూడి ఏప్రిల్ 01 సూర్య న్యూస్:** చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణ%శీ% పర్యవేక్షణలో పాత చింతలపూడి గ్రామంలో అవ్వ,తాతలకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఘనత ఉమ్మడి కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముందు చూపు గల నాయకుడని, ఉమ్మడి కూటమి సారధ్యంలో ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉమ్మడి కూటమి కుటుంబ సభ్యులకు కల్పించడం హర్షించదగ్గ విషయమని అనీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజారత్నం, కార్యదర్శి బోడ సాగర్, సీనియర్ నాయకులు గన్నమనేని శ్రీనివాసరావు, చింతలపూడి మండల బాలయ్య బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి రమేష్,పీక నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## డిసిసి అద్యక్షులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన హాజీ అమానుల్లా ఖాన్

**హిందూపురం ఏప్రిల్ 01 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అద్యక్షులు యం.యచ్. ఇనయతుల్లాకి ,కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లాకి స్థానిక పట్టణానికి చెందిన హాజి అమనుల్లా ఖాన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇనాయతుల్లాకీ మిఠాయిలు, డ్రై ఫ్రూట్ లు అందించి పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిమ్ సోదరులు రంజాన్ పర్వదినం జరుపుకొన్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని హాజి అమనుల్లా ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు డిసిసి అధ్యక్షులకు శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫోన్ ల ద్వారా, వాట్స్ ఆప్ మెసేజ్ ల ద్వారా ,స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందుకు డిసిసి అద్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# మహా ధర్నా జయప్రదం చేయాలి

**మిగతా అధ్యాపకుల మాదిరిగా జీఓ 110 ని అమలు చేయాలి**

**గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్**

**వేంపల్లె ఏప్రిల్ 01సూర్య న్యూస్:** ఈనెల 7,8 వ తేదీల్లో చేపట్టబోయే మహా ధర్నా ని జయప్రదం చేయాలని గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి సారించి వెంటనే వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 గెస్ట్ ఫ్యాకల్టీకి ఏ విధమైన హోదాతో పాటు మార్పు జరిగిందో.. అదేవిధంగా తమ గెస్ట్ ఫ్యాకల్టీ నుంచి అసిస్టెంట్ లేదా లెక్చరర్ గా మార్పు చేయాలన్నారు. అలాగే 2018 నుంచి సర్వీస్ కల్పించాలని, మిగతా అధ్యాపకుల మాదిరిగానే తమకు జీఓ 110 వర్తించేలా అమలు చేయాలని కోరారు. అందుకు సంబంధించి ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ లు రెండు రోజుల పాటు జరిగే మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని, తమ సమస్యల పట్ల ఆర్జియూకేటీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాధర్నా నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద చేపట్టడం జరుగుతుందన్నారు.



# నేడు మారెమ్మ దేవాలయం వద్ద ఉట్ల పరుష


**గోరంట్ల మార్చి 01 సూర్య న్యూస్** మండల పరిధిలోగల జీనవాండ్లపల్లి గ్రామం వద్ద వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయం ఎదుట నేడు బుధవారం సాయంత్రం 4 గంటలకు ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఉట్ల పరుష మరియు జ్యోతుల ఉత్సవం ను జీనం వాండ్లపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలం లోని భక్తులు, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## లబ్ధిదారుల ఇంటివద్ద పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించిన....
# జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్

**పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ**

**గ్రామ సచివాలయ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ**







**నంద్యాల ఏప్రిల్ 01సూర్య న్యూస్ :**

ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల మండలంలోని రాయమల్పాపురం గ్రామం ఎస్టీ కాలనీలో, నంద్యాల పట్టణం విసీ కాలనీలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ విధానాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాయమల్పాపురం గ్రామం బీసీ కాలనీలో వృద్ధ మహిళతో స్పెషల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ ఏ పథకాలు వస్తున్నాయని... ప్రతినెలా పెన్షన్ తీసుకుంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ పనులకు జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు ఏ ఏ సర్వీస్ లు అందిస్తున్నారని డిజిటల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎన్ని రోజుల లోపల పరిష్కార మార్గాలు చూపిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా ఎలాంటి సేవలు ప్రజలకు అందిస్తున్నారని స్పెషల్ అధికారి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది తదితరులు వారి వెంట ఉన్నారు.